వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 9, అక్టోబర్, 2022 16 పేజీలు

## పోడు రైతు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించాలి



అధికారుల సర్వేను పరిశీలించిన కలెక్టర్

16లో..

## రక్తమోడుతున్న రహదారులు

### ఎవ్వరికి పట్టని రహదారులు

### మనుషులను చంపుతున్న గుంతలు



ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

ఇంటినుండి ద్విచక్రవహనంపై మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు వెల్లినవారు తిరిగి సురక్షితంగా ఇంటికి చేరుతారనే నమ్మకంలేకుండా పోయింది. దీనికి తారురోడ్డుపై లోతైన గుంతలుగా మారడమే కారణం. ఈ డబుల్ రోడ్డు రాష్ట్రరహదారుల శాఖ అదీనంలో ఉండటంతో పర్యవేక్షణ కూడా ఆశాఖనే చూసేది. అప్పుడప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేసినా రెండు మూడు నెలలకే యథావిధిగానే గుంతలు పడటంతో అనేకమంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పగలు అయితే కొంత జాగ్రత్తగానే వెళ్లడం జరుతున్నా, ఎటువచ్చి చీకటి పడిన తర్వాత వాహనాలు ప్రమాదాలకు గురికావడంతో అనేకమంది మృత్యువాత పడుతున్నారు.

2 లో..

## నేతలచూపు మునుగోడు వైపు

2 లో..




### ఉప ఎన్నిక ఫలితాల తర్వాత భారీ పార్టీ ఫిరాయింపులు

### ప్రధాన పార్టీలో జోరందుకున్న చర్చ

### ప్రధాన పార్టీలకు సవాల్‌గా మారిన మునుగోడు

ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ: తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఖరీదైన హుజురాబాద్ ఉప ఎన్నిక తర్వాత అదే తరహాలో మునుగోడు ఉప ఎన్నిక సైతం ప్రధాన పార్టీలకు సవాలుగా మారింది . రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఈ మునుగోడు ఉప ఎన్నిక సెమీ ఫైనల్ కానున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు మునుగోడు ఉప ఎన్నికపై దృష్టి సారించాయి. కాగా చారిత్రాత్మకమైన రాజకీయ నేపథ్యం కలిగిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ప్రధాన పార్టీల్లో ఉన్న అసమ్మతి నేతలతో పాటు ఆయా పార్టీల్లో అసెంబ్లీ సీట్లను ఆశిస్తున్న నేతలందరు తమ భవిష్యత్తును ఈ మునుగోడు ఉప ఎన్నికతో ముడిపడి ఉందని మునుగోడు ఉప ఎన్నిక ఫలితాల తర్వాత పార్టీ మారాలన్న ఆలోచనలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో పదుల సంఖ్యలో నేతలు కాచుకొని ఉన్నారన్న చర్చ ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, ప్రధాన రాజకీయ పార్టీల్లో జోరందుకుంది.

## పశువులకు లంపిస్కిన్ వ్యాధి



16లో..

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల పశువులకు ఈ మధ్య కాలంలో లంపిస్కిన్ అనే కొత్త వ్యాధి రావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యాధి పశువుల్లో ఎప్పటి నుంచో ఉన్నప్పటికి నర్సంపేట ప్రాంతంలో ఇటీవలే కనిపించడం అరుదుగా భావిస్తున్నారు. ఇటీవల కాలంలో ఏజెన్సీ ఎరియా అయిన కొత్తగూడ మండలంలో ఈ వ్యాది బయటపడింది. క్రమంగా ఈ వ్యాది నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాల్లోని పశువులకు కనిపిస్తుంది.

## అడవిలో కష్టాలు ఇప్పట్లో తీరేనా..?





జలగలంచ వద్ద దిగబడిన ఇసుక లారీ

అడవిలో ఇరువైపులా నిలిచిన వాహనాలు

గంటల తరబడి ప్రయాణికులు ఇబ్బందులు

నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు

జిల్లా కలెక్టర్ సైతం పట్టించుకోకపోతే ఎలా ..?

తాడ్వాయి - పసరా మధ్యలో తప్పని రోడ్డు సమస్య

8లో..

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

మారుమూల గ్రామాల నుండి అత్యావసర పనులమీద పట్టణాలకు వెళ్ళిన ప్రయాణికులకు పనులు తీర్చుకుని తిరుగు ప్రయాణంలో పసరా తాడ్వాయి మధ్యలో తరచుగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అడవిలో లారీ దిగబడితే గంటల తరబడి అవస్థలు పడాల్సి వస్తుంది. ఈ కష్టాలు ఇప్పట్లో తీరేనా అని పలు గ్రామాల ప్రయాణికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయికు కూతవేటు దూరంలో గల జలగలంఛ వద్ద రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. దీంతో ఇసుక లారీలు దిగబడడం మూలంగా ఇరువైపులా వచ్చే వాహనాలు నిలిచిపోతున్నాయి.

# రక్తమోడుతున్న రహదారులు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ రహదారి నుండి భద్రాచలం రాములోరి దర్శనాకి వెళ్తుంటారు. ఇంత ప్రాధాన్యత ఉన్న ఈ రహదారి బాగోగులను ప్రజాప్రతినిదులు పట్టించుకోక పోవడమే విడ్డూరంగా ఉంది. భద్రాచలం రాములవారి దర్శనానికి ఈ గుంతల రోడ్లపైనే వెళ్లి దర్శనం చేసుకుని తిరిగివస్తుంటారు. కాని పెద్ద వాహనాలకు కార్లకు ప్రమాదాలు తక్కువే, ప్రదానంగా ద్విచక్రవహనాలపై వెళ్లేవారే అదుపుతప్పి ఎక్కువగా ఈ గుంతల్లో పడిపోతున్నారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ప్రతి ఏటా గుంతల్లో పడి చనిపోవడం జరుగుతూనే ఉంది. ఈ ఏడాదిలో కూడా 10మంది చనిపోగా బయ్యారం నుండి కొత్తపేట వరకు ఉన్న గుంతల్లో ద్విచక్ర వాహనదారులు 4గురు చనిపోయారు. ఈ రోడ్డుకు మరమత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వివిద పార్టీల నాయకులు అందోళనలు కూడా చేశారు. ప్రభుత్వం నుండి ఏలాంటి స్పందన రాకపోగా కనీసం తాత్కాలిక మరమత్తులు కూడా చేపట్టడానికి ముందుకు రాకపోవడంతో వాహనదారులకు ప్రమాదాలు తప్పటంలేదు, ప్రభుత్వం వాహన దారుల నుండి అడ్డగోలుగా వాహన పన్నులు వసూళ్లు చేస్తూ వాహనాలు వెళ్లె రహదారుల బాగోగులను విస్మరిస్తున్నది. ఇసక లారీలు అనేకసార్లు ఈగుంతల్లో అదుపుతప్పి పల్టీలు కొట్టిన సంఘటనలు కోకొల్లలు అయితే ప్రాణనష్టం మాత్రం జరగలేదు. గత సంవత్సరం వరకు ఈ రహదారి మరమత్తులు రాష్ట్ర రహదారుల శాఖ పర్యవేక్షించేది ( ఆర్అండ్ బి), కాని వలిగొండ నుండి భద్రాచలం కొత్తగూడెం వరకు జాతీయరహదారిగా మారడంతో ఈ రోడ్డుబాద్యతలు జాతీయ రహదారుల శాఖ ఆదీనంలోకి వెళ్లింది. అయినా ఏలాంటి మార్పులేదు గుంతలను పూడ్చిందిలేదు బాగుచేసిందీ లేదు. అయితే నేషనల్ ఎన్హెచ్ 390రహదారిగా గుర్తించి టెండర్ పక్రియకూడా కొనసాగింది. ప్రస్తుతం వలిగొండ నుండి తొర్రూర్ వరకు టెండర్ప్రక్రియ పూర్తి కావడంతో పనులు కూడా కొనసాగుతున్నవి. మిగిలిన కిలోమీటర్లకు టెండర్ ప్రక్రియ జరిగిందో లేదో గాని అప్పటివరకైనా తాత్కాలికంగా మరమత్తులు చేపడితే ప్రమాదాలనుండి వాహనదారులు బయటపడతారు. గత రెండు సంవత్సరాలుగా ఈ రోడ్లపై ప్రయాణం చేసే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు . గతంలో బయ్యారం వద్ద ఉన్న అలిగేరు బ్రిడ్జి దెబ్బతినడంతో స్థానిక ప్రజలు అప్రమత్తమై, పై అధికారులకు తెలిపేవరకు కూడా బ్రిడ్జిబలహీనంగా ఉంది అనేవిషయాన్ని అర్అండ్బి శాఖ గుర్తించలేదు. రాజకీయపార్టీలు చేసే అందోళనలకు కూడా స్పందించడంలేదు ఈ ప్రభుత్వం. బాద్యత ఏ శాఖదైనా ప్రజలప్రాణాలు పోకుండా కాపాడాల్సిన గుంతల బాద్యత మీపై ఉంటుంది. రహదారులు సక్రమంగా లేక గుంతలుగా ఉండి ప్రమాదాలకు గురై ప్రణాలు పోగొట్టుకుంటున్న ఆకుటుంబాలను ఎవరు ఆదుకోవాలి వారిచావులకు బాద్యులు ఎవ్వరు?

# నేతలచూపు మునుగోడు వైపు

(మొదటి పేజీ తరువాయి..)

కాగా గత రెండు పర్యాయాలు అధికార టిఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్న ఓరుగల్లుపై ప్రధాన పార్టీలు బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో, రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న హస్తం పార్టీ ఓరుగల్లు ఉమ్మడి జిల్లాపై దృష్టి సారించాయి. ప్రధానంగా అధికార గులాభి పార్టీలో ఉన్న అసమ్మతి నేతలపై కమలం పార్టీ దృష్టి సారించి హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ను రంగంలోకి దించిన విషయం విదీతమే కాగా ఈటెల రాజేందర్ తనకున్న పరిచాలతో రహస్యంగా గులాబి అసెంబ్లీ నేతలతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. అదే తరహాలో కాంగ్రెస్ నేతలను సైతం సంప్రదింపులు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా అట్టి అసమ్మతి నేతలందరు మునుగోడు ఉప ఎన్నిక ఫలితాల తర్వాత తాము పార్టీ మారడంపై ఆలోచిస్తామని అన్నట్లు తెలుస్తుంది. కాగా రాజకీయ విశ్లేషకులు సైతం మునుగోడు ఉప ఎన్నిక తర్వాత ఓరుగల్లులో భారీగా పార్టీ పిరాయింపులు ఉంటాయన్న వాధనలు వినిపిస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికలు ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో అధికార టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ వ్యూహ రచనలు చేస్తుండగా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ హస్తం పార్టీ విజయం సాధించాలని శతవిధాల ప్రయత్నిస్తుంది. కాగా మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక శాతంగా బీసీ ఓటర్లు ఉన్నారు. ప్రధాన పార్టీలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ప్రకటించడంతో బీసీ అభ్యర్థిని బిఎస్పి సైతం భరిలోకి దింపింది. కాగా అధికార టిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ సీనియర్ నేతలు టిక్కెట్ ఆశించి బంగ పగడటం బీసీ ఓట్లు తమ పార్టీకి పడుతాయో లేదో అన్న గుబులు కూడా గులాబీలో నెలకొంది. కాగా బీసీ సంఘాల నుండి సైతం బీసీ ఓట్లను ఆవకరి ్షంచడానికి బీసీ నేతలను భరిలో దించుతారనే ప్రచారం కూడా జోరందుకుంది. కాగా మునుగోడు ఉప ఎన్నిక ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకమే. ఈ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధిస్తే ఓరుగల్లు ఉమ్మడి జిల్లా గులాభి పార్టీ నుండి బిజెపి పార్టీలోకి భారీ వలుసలు ఉంటాయని బిజెపి నేతలు బహిరంగంగా ప్రచారం చేస్తున్నారు. ఏదేమైనా మునుగోడు ఉప ఎన్నికల్లో మునిగెదెవ్వరో తేలేదెవ్వరో వేచి చూడాల్సిందే.

# టీఆర్ఎస్ నుండి టీడీపీలోకి చేరికలు

### పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి

**మధిర, అక్టోబర్ 8, ప్రభాతవార్త ః**



మధిర మండలం చిలుకూరు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అద్యక్షుడు పరిమి బెంజిమెన్ అతని అనుచరులు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మధిరలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు మల్లాది హన్మంతరావు ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర తేదేపా ఉపాద్యక్షుడు డా॥ వాసిరెడ్డి రామనాథం బెంజిమాన్తో పాటు ఆయన సహచరులు మంద నాగేశ్వరరావు, చేపల మడుగు బాబురావు, సిద్దల మోహన్కుమార్లకు పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. టీడీపీని వీడిన వారందరూ తిరిగి పార్టీలో చేరాలని రామనాథం పిలుపునిచ్చారు. అనంతరం బెంజిమాన్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి చేకూరి శేఖర్బాబు, మధిర టౌన్ అద్యక్షులు హన్మంతరావు, మధిర రూరల్ మండల టీడీపీ కార్యదర్శి మాదాల నర్సింహారావు, ఖమ్మం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి మేడేపల్లి రాణి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మైనీడి జగన్ మోహన్రావు, కౌన్సిలర్ వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు, సీనియర్ టీడీపీ నాయకులు గద్దల ప్రకాశరావు, గద్దల ఆనందరావు, కార్మిక నాయకులు వేల్పుల కొండ, ఎస్సీ నాయకులు పగిడిపల్లి కాశీరావు, తెలుగు యువత నాయకులు దేవభక్తుని వెంకట్, నాయకులు సట్టు వెంకటేశ్వర్లు, మాదాల సాయి వీరవల్లి కోటేశ్వరరావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడు తరలిన ముఖ్య నేతలు



**-మంత్రికి సిఎం కీలక బాధ్యతలు**

**-కొరిత్కల్, దుబ్బాకాల్వలో ప్రచారం**

**-నియోజకవర్గంలో శ్రేణులు ఎంపిక**

**-నేడు పువ్వాడ పర్యటన ఖరారు**

**రఘునాథపాలెం, అక్టోబర్8 ప్రభాతవార్త:**

ఖమ్మం నియోజకవర్గ శాసనసభ్యుడు,రాష్ట్ర రవాణాశ్శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్కు మునుగోడు ఎన్నికల ప్రచార బాధ్యతలు అప్పగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకొని మంత్రిని రంగంలోకి దింపారు శనివారం నియోజకవర్గంలోని ముఖ్య నేతలను మంత్రి ఎంపిక చేయడంతో వారందరూ మునుగోడు తరలివెళ్లారు. మంత్రి ఆదేశాల ప్రకారం ఎంపిక చేసిన తెరాస శ్రేణులు అక్కడికి చేరుకున్నారు. ఈ ఉపఎన్నిక దృష్ట్యా సిఎం మంత్రి పువ్వాడ ప్రధానంగా కొరిత్కల్,దుబ్బకాల్వ రెండు గ్రామాల్లోఇంచార్జ్గా నియమించారు. ఆదివారం మంత్రి స్వయంగా ఆ గ్రామాలకు చేరుకొని ప్రచార ఘట్టాన్ని ప్రారంభిస్తారు. పార్టీ అధిష్టానం మంత్రి తన వాక్చాతుర్యంతో నమ్మకంగా పనిచేస్తారనే దృష్ట్యా క్షేత్రస్థాయిలో పర్యటించి పార్టీ అభ్యర్థి గెలుపుకు దోహదపడాలని సూచించారు. రాజకీయంగా మంత్రి అనుసరిస్తున్న విధానం, తన చాణక్యత వ్యూహాలకు ప్రతి వ్యూహల రచనలో దిట్టని సిఎం నిర్ణయించి ఈ బాధ్యతలు ప్పగించారు. ఈ నేపథ్యంలో మునుగోడు ఉప ఎన్నికలో అధికార పార్టీకి బలాన్ని చేకూర్చే విధంగా పనిచేయాలని ముందుగానే మంత్రి ముఖ్యులను ఎంపిక చేసి పంపించారు. కర్తవ్య నిర్వహణ గురిపెట్టిన బాణం లాంటి వ్యూహం సైతం మార్చగల మంత్రముగ్దం చేయగల చాతుర్యం మెండుగా ఉన్నాయి. ఉద్దండులను మించిన రాజీకీయ చతురత ఉన్నందువల్ల సిఎం సైతం మంత్రిని ఈ ఎన్నికలలో ఉపయోగించుకుంటున్నారు. గతంలో హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా కూకట్పల్లి నియోజకవర్గంలో ఎన్నికల్లో ఇంచార్జ్గా పనిచేసి ప్రచారాన్ని హోరెత్తించి అక్కడి కార్పొరేటర్ విజయానికి మంత్రి చేసిన కృషే మనుగోడు ప్రచార బాధ్యతలు కీలకం కానున్నాయి. ఖమ్మం అసెంబ్లీ నియోజకర్గంలో రఘునాథపాలెంతో పాటు నగర ముఖ్య నేతలందరూ మునుగోడులో మకాం వేశారు.

# రామయ్య సేవలో నాగర్కర్నూల్ అడిషనల్ కలెక్టర్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి నాగర్కర్నూల్ అడిషనల్ కలెక్టర్ మనుచౌదరి కుటుంబసేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అడిషనల్ కలెక్టర్ మనుచౌదరి ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీ తాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# నేడు నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

**మధిర, అక్టోబర్ 8, ప్రభాతవార్త ః**

తెరాస రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్రెడ్డి ఆదివారం మధిర నియోజకవర్గంలో పర్యటించనున్నారు. తల్లాడ మండలం మిట్టపల్లి నుండి వైరా చేరుకొని అక్కడ నుండి మధిర మండలంలోని వంగవీటి గ్రామానికి రానున్నారు. ఆ తర్వాత మధిర పట్టణంలో అకనకడినుండి అంబర్పేట గ్రామానికి చెరుకుంటారు. అనంతరం బోనకల్ మండలంలో చినపిరవెల్లి, జానకిపురం, రావినూత, బోనకల్ గ్రామాలలో ఆయన పర్యటించనున్నారు. అనంతరం చింతకాని మండలంలోని నాగిలిగుండా, కోమట్లగూడెం, చింతకాని, నర్సింహాపురం, కోడుమూరు గ్రామాలలో పొంగులేటి శ్రీనివాస్రెడ్డి పర్యటన కొనసాగుతున్నది. ఈ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం కావడంతో పాటు పలు పరామర్శలు ఇతర ప్రైవేట్ కార్యక్రమాలలో ఆయనతో పాటు ముఖ్య నాయకులు పాల్గొననున్నట్లు ఆయన క్యాంపు కార్యాలయం ఇన్చార్జీ తుంబూరు దయాకర్రెడ్డి తెలిపారు.

# టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్లోకి చేరికలు

**మధిర, అక్టోబర్ 8, ప్రభాతవార్త ః**

మధిర మండలం వంగవీడు గ్రామంకు చెందిన పలువురు టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో శనివారం చేశారు. మదిర శాసన సభ్యులు సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఐలూరి సత్యనారాయణెడ్డి ఆద్వర్యంలో శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సూరంశెట్టి కిషోర్ అద్యక్షతన 80 కుటుంబాలు టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్బంగా కొత్తగా పార్టీలో చేరిన వారికి మల్లు విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... ఏఐసీసీ అద్యక్షురాలు సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ఎంతో అభివృద్ది లోకి తీసుకురావచ్చని అన్నారు. నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, దార బాలరాజు, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీ, పుట్టా పుల్లారావు, ఆదిమూలం శ్రీనివాస్, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

**– తెరాస నుంచి కాంగ్రెస్లో ఎవ్వరు చేరలేదు : టీఆర్ఎస్**

వంగవీడు గ్రామం నుంచి శనివారం స్దానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క సమక్షంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన 80 కుటుంబాలు కాంగ్రెస్లో చేరినట్లు జరిగిన ప్రచారాన్ని తెరాస నాయకులు తీవ్రంగా ఖండించారు. తమ పార్టీకి సంబందించిన వారెవరు కాంగ్రెస్ పార్టీలో చేరే లేదని కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే తిరిగి కండువాలు కప్పి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

## నాలుగు జిల్లాలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

గార్ల, అక్టోబర్8 (ప్రభాతవార్త):



క్రీడాకారుల, కళాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశ్యంతో జానకీ రాజు మెమోరియల్ 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల10 నుండి 12వరకు నాలుగు జిల్లాలు వరంగల్, మానుకోట, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల స్థాయి కబడ్డి క్రీడ, డ్యాన్స్ బేబి డ్యాన్స్, ముగ్గుల పోటీలు మండల పరిధి మర్రిగూడెం శ్రీవెంకటేశ్వర స్వామి మినిస్టేడియంలో ప్రారంభం కానున్నాయని బంజార యువజన సేవాసంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ మాళోత్ శాంతికుమార్, గేమ్స్ కార్యదర్శి భూక్య రమేష్, తెలిపారు. శనివారం మర్రిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య కస్నానాయక్‌తో కలిసి వారు మాట్లాడుతు ఈనెల 8నుండి ప్రారంభం కానున్న శ్రీవేటవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని క్రీడలతో పాటు, డ్యాన్సు బేబి డాన్సు, మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించబడునని, పాల్గొనదలచినవారు తమటీంపేరును నమోదు చేసుకోవాలని కోరారు. కళాకారులు ఎవరి పాటసంబంది క్యాసెట్, సీడిలను తెచ్చుకోవాలని అంతేకాకుండా తప్పనిసరిగా మేకప్‌డ్రెస్‌తో రావాలని సూచించారు. కబడ్డిపోటీలో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతిగా 15వేలు, ద్వితీయ బహుమతిగా 8వేలు, తృతీయ బహుమతిగా 4వేలు, నాల్గోవ బహుమతిగా 3వేలు నగదు బహుమతి అందించబడునని తెలిపారు. డ్యాన్స్‌బేబిడ్యాన్స్‌లో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతిగా రూ.లు5000, ద్వితీయ బహుమతిగా 3000, తృతీయ బహుమతిగా 1000రూ.లు ముగ్గుల పోటీలలో ప్రధమకు రూ.1016, ద్వితీయకు రూ.516, తృతీయకు రూ.లు316 అందించబడుతాయని, అంతేకాకుండా ప్రతివిభాగం నుండి కన్సోలేషన్ బహుమతులు అందించబడునని తెలిపారు. పూర్తి వివరాలకు, 9014118193, 9010943242, 7702601106, 9492064002 సెల్‌నెంబర్లను సంప్రదించాలని కోరారు. క్రీడలకు అత్యధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ పబ్లిక్ సెక్రటరీగా మెతుకు దేవరాజు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ పబ్లిక్ సెక్రటరీగా రామగుండం నియోజక వర్గం గోదావరిఖనికి చెందిన మెతుకు దేవరాజు పటేల్ నియమితులయ్యారు. రాష్ట్ర అపెక్స్ కౌన్సెల్ నిర్ణయం మేరకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య ఆయనకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. నిరంతరం రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపు కుటుంబాల సంక్షేమం కోసం పాటు పడుతూ సంఘం గౌరవ మర్యాదలు కాపాడుతూ ముందుకు సాగాలని సూచించారు. నియామకానికి సహకరించిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులకు, రాష్ట్ర అపెక్స్ కౌన్సెల్ కమిటీ సభ్యులకు ఆయన పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## భార్య చేతిలో భర్త హతం

భానాపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

భార్య చేతిలో భర్త హతమైన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామం బోడ్యతండాలో చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన లకావత్ కవిత భర్త బాలుకు గత కొద్ది రోజులుగా కుటుంబ కలహాలు జరుగుతుండేవని ఇది మనసులో పెట్టుకొని సెప్టెంబర్‌లో తమ్ముళ్లలో పురుగుల మందు కలిపి తాగించిందని అన్నారు. వాంతులు విరేచనాలు కావడంతో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి ఎంజిఎం ఆసుపత్రికి తరళించారు. చికిత్స పొందుతూ ఈ నెల ఐదున మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తమ్ముడు లకావత్ రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కవితను రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## పురుగు మందుతాగి మహిళ ఆత్మహత్య

నెల్లికుదురు,అక్టోబర్ 08,ప్రభాతవార్త



మహిళ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన ఉపేంద్ర (55) శుక్రవారం తన వ్యవసాయ క్షేత్రం వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలు చిన్న కోడలు ఇంటి వారు ఆమెను పోన్‌చేసి ఇబ్బందులు పెట్టడం వలన మనస్థాపం చెంది తన వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు నిమిత్తం పోయి ఎవ్వరులేని సమయంలో పురుగుమందు తాగిందన్నారు. మృతురాలు రాత్రి ఐనప్పటికి ఇంటికి రాకపోవడంతో మృతురాలు పెద్దకుమారుడు చెలుక వద్దకు వెళ్ళి చూడగా, ఆమే కిందపడి ఉందని, నోటినుండి నురుగు రావడంతో చికిత్స నిమిత్తం హాస్పటల్‌కు తీసుకెళ్తుండగ మార్గమద్యలో మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలు భర్త గుండెబోయిన మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సెక్రటరీ బ్లడ్ డోనేషన్ మోటి వేటర్ గొల్లపల్లి నరేష్ పుట్టిన రోజు వేడుకలను గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితి వద్ద ఘనంగా నిర్వహించారు. తన పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలో చాలా ఏళ్లుగా గ్రామ పంచాయితి విధులను నిర్వహిస్తున్న ఇద్దరు పారిశుధ్య కార్మికులు రాములు, వెంకటిలకు రైస్ బ్యాగులను అందజేసి గ్రామ పారిశుధ్యానికి చేస్తున్న సేవలను అభినందించారు. రక్తదానం, అన్నదానం ఇతర సమాజ సేవా కార్యక్రమాలను చేస్తున్న నరేష్‌ను గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు. అనంతరం పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజంలో ఎదుటివారికి తోచినంత సహాయం చేయాలని నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, ఉపసర్పంచ్ కిట్టుగౌడ్, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, వార్డు మెంబర్లు తోడేటి దావిదు, రాజేశం, మార్గవరాజు, రాజశేఖర్‌రెడ్డి, వేణు, గ్రామ యువత, గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు ముంజ హరీష్ కుటుంబానికి నష్టపరిహారం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో ఉద్యోగాల పేర దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోయిన మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డ కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలం అంబాలపూర్ గ్రామానికి చెందిన ముంజ హరీష్ కుటుంబానికి ఆర్ఎఫ్‌సిఎల్ అఖిల పక్ష కమిటీ నాయకులు చేతుల మీదుగా రూ.5లక్షలు నష్టపరిహారాన్ని శనివారం అందజేశారు. ఇప్పటికే మొదటగా 9లక్షల రూపాయిల నష్టపరిహారం చెల్లించగా, మరో 5లక్షల రూపాయిలను హరీష్ తండ్రి రవికి అఖిల పక్ష కమిటీ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకుడు కాశిపేట లింగయ్య, కాంగ్రెస్ నాయకులు గుమ్మడి కుమారస్వామి ఆధ్వర్యంలో 5లక్షల రూపాయలు అందజేసి ఒప్పందం ప్రకారం 14లక్షలు అందజేయినట్లు తెలిపారు. కాగా చెల్లించినవి కాగా, మరో 7లక్షల రూపాయిలు నష్టపరిహారాం చెల్లించారు. కాగా ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టర్లు చెల్లించాల్సిన 15లక్షల రూపాయిలు ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టర్లు ఇవ్వగానే చెల్లిస్తామని కమిటీ నాయకులు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## భార్య హత్య కేసులో భర్త అరెస్టు

చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త

భార్యను దారుణంగా హతమార్చిన నిందితుడు భర్తను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తోట మహేందర్ పేర్కొన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో అనుమాన నెపంతో జన్ను నరేష్ అనే ఆర్ఎంపి వైద్యుడు తన భార్య ఆశా కార్యకర్త అయినటువంటి జన్ను అరుణను గురువారం అర్ధరాత్రి తలపై బలంగా కొట్టగా రక్తస్రావం జరిగి మృతిచెందిన విషయం తెలిసిందే. మృతురాలి తండ్రి కొడూరి కట్టయ్య ఇచ్చిన ఫిర్యాదుతో ఇప్పటికే నరేష్‌పై కేసు నమోదు చేశామన్నారు. విచారణ అనంతరం నిందితున్ని అరెస్టు చేసి నర్సంపేట కోర్టులో రిమాండ్ చేయగా అనంతరం ఖమ్మం జైలుకు తరలించడం జరిగిందన్నారు.

## ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు చెల్లించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ర్యాంకుతో సంబంధం లేకుండా ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పూర్తి ఫీజులు చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునాహరి శేషు డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు చెల్లించాలని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుకి లేక వ్రాసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లో 10వేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు చెల్లించకుండా కేవలం 35వేల రూపాయలు చెల్లించడం వలన విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. కాబట్టి ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం ద్వారా ప్రభుత్వమే పూర్తి ఫీజులు చెల్లిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ఎందుకు ఫీజులు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుబంధు పథకం ద్వారా పెద్ద రైతులకు కూడా డబ్బులు ఇస్తున్న ప్రభుత్వం బీసీ విద్యార్థులకు ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్‌పై ఆంక్షలు పెట్టడం సహేతుకం కాదని అభిప్రాయపడ్డారు. బీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించే దాక ప్రభుత్వానికి వివిధ రూపాలలో నిరసన తెలియజేస్తమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అజయ్ డేనియల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని బొద్దుగొండ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మహబూబాబాద్ మండలం జమాండ్ల పల్లి గ్రామానికి చెందిన యామ కట్టమ్మ (80) తన కుమారుడు వీరస్వామితో కలిసి ద్విచక్రవాహనంపై గూడూరు నుండి జమాండ్లపల్లి గ్రామానికి వెళుతున్న క్రమంలో బొద్దుగొండ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వీరిద్దరు గాయపడ్డారు. స్థానికులు వెంటనే 108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చారు. గాయపడిన కట్టమ్మను, వీరస్వామిని అంబులెన్స్‌లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స అందిస్తుండగానే కట్టమ్మ మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. వీరస్వామి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలిసింది.

# పరకాల వార్త

## కమ్యూనిస్టులపై నోరుజారితే సహించం : సీపీఐ

సారపాక, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఏఐటీయూసీ ఆఫీస్ నుండి సిపిఐ ప్రదర్శనగా బయలుదేరి మనుగోడు ఎన్నికల సభలో కమ్యూనిస్టులపై నోరు జారిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖబడ్దార్ అంటూ నినాదాలు చేస్తూ సారపాక సెంటర్లో రాజగోపాల్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ముృవ్వా వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ఖబడ్దార్ రాజగోపాల్ రెడ్డి కమ్యూనిస్టు జోలికి వస్తే నీకు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. కమ్యూనిస్టులు అంటే నీలాంటి మోసగాళ్ళు, 420 గాళ్ళు కాదని,



నీ చరిత్ర అందరికీ తెలుసని, కాంగ్రెస్‌లో గెలిచి ఎన్నో పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌ని మోసం చేసావు అని అన్నారు. బిజెపితో మోసా కారు ఒప్పందం చేసుకొని కోట్దాదిరూపాయల లబ్ధి పొంది కమ్యూనిస్టులను అనటానికి నీకు అర్హత లేదని నువ్వు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే నీకు తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. త్వరలో జరగబోయే మునుగోడు ఎన్నికల్లో ప్రజలే నీకు తగిన గుణపాఠం చెబుతారని నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సబ్కాం నాగేశ్వరావు, సుబ్బారెడ్డి, ఎండి సాజిద్, జహీర్, వంకాయలపాటి నాగేశ్వరావు, మహిళా నాయకురాలు గౌస్య బేగం, ఎస్ జనార్ధన్,, ప్రజా నాట్యమండలి కళాకారులు రాము, రాంబాబు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్దులకు అండగా ఆసరా పింఛన్లు

రాయపర్తి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



వృద్దులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు అండగా ఉంటున్నాయని జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని మైలారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరి చేసిన నూతన ఆసరా పింఛన్ డబ్బులను స్థానిక సర్పంచ్ లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించడమే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, స్థానిక ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, గ్రామ పార్టీ అద్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ లేతాకుల మాధవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు అశ్రఫ్‌పాషా, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరిరెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, ముక్య నాయకులు పరుపాటి రవీందర్‌రెడ్డి, గూడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామి, వార్డు నెంబర్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయపర్తి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని పరికేడు గ్రామానికి చెందిన అబ్బోజ్ నందయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు పరామర్శించి 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగిశెట్టి రాజు, తెరాస నాయకులు బాషబోయిన సుధాకర్, చిన్న సుధాకర్, నాగయ్య, మాజీఎంపిటిసి కంది ప్రభాకర్, ముత్తోజు నాగేంద్రచారి పాల్గొన్నారు.

## పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

### సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు

మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్8:

సాగులో ఉన్న పోడు భూములన్నింటికి హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. ఆయన శనివారం రేగుల గండి గ్రామంలో జరిగిన పోడు సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అర్హులందరికి పట్టాలు ఇవ్వాలన్నారు. మణుగూరు మండలంలో సమగ్ర సర్వే జరిపి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ధరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలన్నారు. గతంలో వేసిన అటవీ హక్కుల కమిటీలను రద్దు చేయవద్దన్నారు. శాటిలైట్ మ్యాప్‌ల పేరిట గిరిజనులను వేధించడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందన్నారు. పోడు సాగుదారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## అక్రమ రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యం స్వాధీనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



చర్ల నుండి అక్రమంగా ప్రజాపంపిణీ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ శనివారం తన సిబ్బందితో కలిసి దాడి చేసి వాహనాన్ని, బియ్యాన్ని స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌కు తరలించారు. చర్ల నుండి పాల్వంచకు టిఎస్28టి6633 అనే బొలోరో ట్రాలీ వాహనంలో అక్రమ బియ్యం తరలిస్తున్నారే సమాచారం మేరకు దుమ్ముగూడెం పోలీసులు పర్ణశాల క్రాస్ రోడ్డు వద్ద దాడి చేసి పట్టుకున్నారు. ఆ వాహనంలో సుమారు 35 క్వింటాల బియ్యాన్ని స్వాధీన పరుచుకుని వాహనాన్ని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించి సివిల్‌సప్లై అధికారులకు సమాచారం అందించారు.



## కరోనాతో మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్8:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కరోనాతో మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడు మధుసూదన్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా రూ.15లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు శనివారం డీజీఎం (కేసీహెచ్‌పీ) సురేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఎస్డీ నాసర్ పాషా, పంగ రాజేశ్వరీ, సంజీవరావు, వీరభద్రం, లక్ష్మీనారాయణ, భద్రం, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, జానయ్య, సుబ్బారావు, లింగయ్య, కృష్ణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి -సిపిఎం

సారపాక ప్రభాతవార్త :




పోడు రైతులందరికి పట్టాలు ఇవ్వాలని మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ స్థానిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఏడాదిన్నర రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు పెద్ద ఎత్తున చేసిన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చి దరఖాస్తులను సేకరించిందన్నారు. అయినా ఇంకా కొంత అధికారికంగా పోడు దారులపై దాడులు జరుపుతూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వెంటనే కేసుల్ని ఎత్తివేయాలని పోడు భూములపై బూర్గంపహాడ్ మండలంలో సమగ్ర సర్వే జరిపి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులందరికీ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. లేని ఎడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న నాటుసారా స్వాధీనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అక్రమంగా గుడుంబాను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు శనివారం దాడి చేసి పట్టుకున్నారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ బి.గణేష్ ఆదేశాల మేరకు ఏఈఎస్ ఎక్సైజ్ సీ.ఐ సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామం వద్ద వాహనాల తనిఖీలు చేపట్టి సుజ్ఞానపురం గ్రామం నుండి మోటారువెహికల్‌పై గుడుంబాను తరలిస్తున్న భూక్యా సాంబ, భూక్యా కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 80 లీటర్ల నాటుసారాను ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీన పరుచుకుని ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. మరో వ్యక్తి భూక్యా హరిబాబు పరారీ అయ్యాడని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై ఎస్కే అహ్మద్, హెడ్‌కానిస్టేబుల్ ఎం.ఏ.కరీం, జీ.బాలు, సిబ్బంది సుధీర్, హరీష్, వెంకట్, విజయ్, పాల్గొన్నారు.

## టీఎస్‌టీడీపీ ప్రెసిడెంట్‌ని కలిసిన టీడీపీ నేత మాధవిలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



పినపాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకురాలు తాత మాధవి లత ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ టిడిపి అధ్యక్షులు చక్కని నరసింహులును మర్యాద పూర్వకంగా కలిసారు. మాధవిలతతో పాటు మణుగూరు పట్టణ అధ్యక్షులు కూచిపూడి బాబు, సమితి సింగారం సర్పంచ్ బచ్చుల భారతి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మేదరమెట్ల శ్రీనివాసరావు, కరకగూడెం మండల కార్యదర్శి చందా మధు పాల్గొన్నారు.

# దేశానికి కేసీఆర్ లాంటి నాయకుడు కావాలి

## యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన అవసరం

## భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావం హర్షనీయం: నాగుర్ల

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



దేశంలో అనేక వనరులు ఉన్న, సద్వినియోగం చేసుకొని అభివృద్ధి వూపు పయణించకుండా 75 సంవత్సరాలు కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఈ దేశాన్ని సర్వనాశనం చేశాయని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండ ఇందిరానగర్‌లో జరిగిన ఆరె కుల విద్యావంతుల వేధిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశంలో కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ దేశాన్ని పట్టి పీడిస్తున్న పేదరికం, నిరుద్యోగంను, నిర్మూలించలేక గత పాలకులు విఫలమయ్యారన్నారు. తెలంగాణ రాక ముందు రైతుల పరిస్థితి, తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతుల పరిస్థితిని బేరీజు వేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల కోసం రైతు బందు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతులకు ఇటువంటి పథకాలు లేవని అన్నారు. రైతుల పొట్టకొడుతున్న బిజెపి ప్రభుత్వం రాజదానిలో రైతులు సంవత్సరం పాటు ధర్నాలు నిర్వహించేలా చేసిందన్నారు. అనేక రంగాలు ఈ దేశంలో వెనుకబడి పోతున్నాయని, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి వేస్తున్న దన్నారు. మనకంటే చిన్న దేశమైన బంగ్లాదేశ్ కంటే కూడా ఆర్థిక వృద్ధి రేటులో వెనకబడి పోతున్నామని, అందుకే భారత దేశానికి కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఒక జాతీయ పార్టీ అవసరమని కేసిఆర్ భావించి, బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారన్నారు. పాదర్శకమైన పాలన అందించే నాయకుడు కావాలని దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని, అందుకే కేసీఆర్ ఉక్కు సంకత్పంతో దేశ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. 60 ఏండ్ల కళ అయిన తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎనిమిదేండ్లలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి, మెనిఫెస్టోలో లేని పథకాలను సైతం అమలుపర్చిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ, దళితబందువంటి బృహత్తర కార్యక్రమాలను, పథకాలను సైతం అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు హింగె రాజు, ప్రధాన కార్యదర్శులు లడే శివకుమార్, కోలె కృష్ణ, దామరగిద్ద శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

# మద్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

## 30న మహాసభను జయప్రదం చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



అక్టోబర్ 30న హైదరాబాద్‌లోని ఏఐటియుసి కారా ్యలయం వద్ద జరిగే మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షురాలు పిపి ప్రేమ్‌పావని అన్నారు. శనివారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సమావేశం హన్మకొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ప్రారంభమైన వంట పథకంలో పని చేస్తున్న వంట కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ఈ మధ్య కాలంలో పెద్దపల్లి, ములుగు జిల్లాలలో జరిగే సమ్మె ఫలితంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించడం జరిగినది పోరాటాలు ఎప్పుడు వృదాకావన్నారు. కానీ పెంచిన వేతనాలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్లకు రూ. 1 పెంచారు. కానీ అది సరిపోదన్నారు. అందుకు పెంచిన వేతనాలు అందే వరకు అలాగే తరగతులతో సంబందం లేకుండా ప్రతి విద్యార్థికి రూ. 25 మెష్ చార్జీలు అందించాలని వంట బిల్లులు గౌరవ వేతనాలు కోడిగుడ్లు బిల్లులు ఏ నెల వి ఆ నెలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు చైతన్యం చేయడంలో భాగంగా ఈ నెల 30వ తేదిన ఏఐటియుసి కార్యాలయం హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అట్టి మహాసభలను అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదదర్శి కొరిమి సుగుణ, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి సుగుణ, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెదునూరి జ్యోతి, ప్రజా నాట్యమండలి పడాల నలిని, డప్పు రవి, హన్మకొండ, వరంగల్ పెద ్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల భూపాలపల ఇల, జిల్లాల సంఘం నాయకులు, పూసాల రమేష్, సత్తెనపల్లి విజయలక్ష్మి, పోరెడ్డి ప్రమీల, భాగ్య, పద్మ, కే రాజు, చెన్నవేని దాశరథీ, రజియా, రమేష్, తోట బిక్షపతి, శ్రీకాంత్, కాత్యరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉచితకంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జక్కుల

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హన్మకొండ జిల్లా, కాజిపేట, పట్టణం, 62వ డివిజన్ సోమిడి కమ్యూనిటీ హాలక్ష, శ్రీమాతా స్వచ్ఛందం సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో వారు నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న 62వ డివిజన్ కార్పొరేట్ జక్కుల రవీందర్‌యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం, మనిషిలో ఉన్న అవయవాల కన్నా కండ్లు ముఖ్యమని, కంటి సమస్య ఉన్నవారు అందరు ఉచిత కంటి శిభిరంలో చూయించుకోవాలని తెలిపి అలాగే రిటైర్డ్ ఎప్లాయిస్, ప్రజలకు సేవ చేయాలనే భావంతో 62వ డివిజన్‌లో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేసిన శరత్ హాస్పిటల్ డాక్టర్స్, బ్లూచీఫ్ రజాక్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమాతా స్వచ్ఛంద సేవ సమస్త అధ్యక్షులు మధుసాని మల్లిక, ప్రధాన కార్యదర్శి నన్నపునేని సంజీవ రావు, మదన్నాని శ్రీనివాస్, మల్లెల జనార్ధన్, కే.లత, బోయిని సుభద్ర, విజయలక్ష్మి, టిఎల్ఎఫ్ అద్యక్షురాలు హరిత, సుధాకర్, చిన్న హెల్త్ డిపార్ట్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అద్దెభవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

## "వార్త" కథనానికి స్పందన

శాయంపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:




"అద్దెభవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు" అనే శీర్షికన "ప్రభాతవార్త" పత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. శాయంపేట మండలం గట్లకనిపర్తి గ్రామ సర్పంచ్(మండల ఫోరం ఉపాధ్యక్షులు) బొమ్మకంటి సాంబయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌పనులను అతి త్వరలోనే మరమ్మతులు చేపడుతామని తెలియచేశారు. ఈవిషయంపై జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతిరెడ్డికి వివరించగా జడ్పీ నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, త్వరలోనే అంగన్‌వాడీ పనులను పునః ప్రారంభిస్తామని, సోమవారం అగ్రిమెంట్ రాసుకుని అంగన్‌వాడీ సెంటర్ పనులను ప్రారంభిస్తామన్నారు. ఈవిషయమై గ్రామప్రజలు, ప్రజాప్రతినిధులు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు జడ్పీచైర్‌పర్సన్ జ్యోతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# శాయంపేట మండల అభివృద్ధి ఆశాజనకమేనా..?

**- తెలంగాణలో పథకాలు అమోగం.. ఆచరణలో శూన్యం**

**- పట్టించుకోని ప్రజాప్రతినిధులు.. అధికారులు అంతంతే**

శాయంపేట, అక్టోబరు 8, ప్రభాతవార్త:





ఆలోచన ఒక్కటే.. కానీ దానికి పథకాలు మాత్రం ఎన్నో... ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మాత్రం తెల్లని కాగితంపై నల్లని అక్షరాలుగా మిగిలిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి... తెలంగాణ ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమంలో పల్లెల్లో నెలకొని ఉన్న పారిశుధ్యంపై దృష్టిసారించింది. ఈవిషయంలో పలు పథకాలు ప్రవేశపెట్టిన పాత సీసాలో కొత్తసార అన్న చందంగా పథకాలు ఉన్నాయనే ఆరోపణలు తలెత్తు తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం అధికారుల, ప్రజాప్రతినిధుల కలయికతో గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించింది. పారిశుధ్యం విషయంలో ప్రజారోగ్యం అనే పేరిట పల్లెప్రగతి కార్యక్రమం ప్రవేశపెట్టింది. దీనిద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే సంకల్పంతో చేపట్టింది. అదేవిషయంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. దీనిని కూడా వారం రోజుల కార్యక్రమంగా శ్రీకారం చుట్టింది ఇంతవరకు బాగానే ఉన్నా నేడు గ్రామాలలో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గ్రామాల పరిస్థితి ఉండడం గమనార్హం. రోడ్లపై కాలువలు పారుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థకూడా అదే పరిస్థితి ఉంది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకపోయింది.. రోడ్లపక్కనే వ్యర్థపదార్థాలు వేస్తున్నా పట్టించుకునే వారే లేరని ప్రజలు వాపోతున్నారు. గ్రామాలలో నీటి సమస్యలు కూడా ఉన్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అధికారులు సమావేశాల సమయంలో చెప్పి వెళ్లారని ఆచరణలో మాత్రం అన్నీ అక్కడే ఉన్నాయని గ్రామస్తులు ఎద్దేవా చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధి విషయాలపై కమిటీలు వేసిన కమిటీలు ఏం చేస్తు న్నాయో తెలియని పరిస్థితి ఉందని వారుపే ర్కొంటునానరు. క్లోరినేషన్, లీకేజీలు అరికట్టడం, అంతర్గత రహదారులు పరిశుభ్రతలో గుంతల పూడ్చివేత, చిత్తడి ప్రాంతాల్లో బ్లీచింగ్‌పౌడర్ చల్లించడం, బురదగుంటలను పూడ్చడం, శ్మశాన వాటికలు పూర్తిచేయడం, శుభ్రం చేయడం, గృహాల పరిశుభ్రతలో మురికి కాలువలు శుభ్రపర్చడం, వేలాడే విద్యుత్‌లైన్లు, శిథిలమైన స్థంబాలను మార్చడం, ప్రభుత్వసంస్థలలో భవనం పక్కన ఉన్న పిచ్చిచెట్లను తొలగించడం, కార్యలయాల్లో మొక్కలునాటడం లాంటి మహత్తర కార్యక్రమాలు చేపట్టినప్పటికీ పథకం సమయం ముగిసింది. అందరూ మరిచి పోయారు అన్న చందంగా అభివృద్ధి తీరు ఉందని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు నిర్వీర్యం అవుతున్నాయనే అభిప్రాయాలు కూడా మేధావుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం పథకాలపై పునః సమీక్షించి పూర్తిస్థాయిలో ఆచరణలో పెట్టాలని అప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెరవేరుతుందని పలువురు సూచిస్తున్నారు.



**- మండల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..: మారపెల్లి బుజ్జన్న(కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు)**

శాయంపేట మండలకేంద్రంలోని అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉంది.. ఎన్నిమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఇకనైనా మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవచూపి కాలనీలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి. శాయంపేట నుంచి ఆత్మకూరుకు వెళ్లేదారి పనులు ప్రారంబించి సంవత్సరకాలం గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని కాంట్రాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదారిగుండా వెళ్లే వాహనదారులు, బాటసారులు అనేక ఇబ్బందులు గురవుతన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



పట్టణంలో 16వ వార్డులోని అలువాల మోహన్ కుమార్తె అలువాల రాధిక అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో కుటుంబ సభ్యులకు 4వేల రూపాయలు, 50కిలోల బియ్యంను బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు వేల్పుగొండ పద్మరాజు, ఇమ్మడి స్వామిసుమన్, చైతన్య, మాదాసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల పట్ల ప్రభుత్వం వివక్షత

చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



రెవిన్యూ శాఖలో క్షేత్ర స్థాయిలో పనిచేసే వీఆర్ఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపుతుందని వీఆర్ఏల జెఎసి చైర్మన్ శీలం రాజు అన్నారు. న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏలు చేపట్టిన నిరవదిక సమ్మె శనివారం నాటికి 76వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏలు దీక్షలో నినాదాలు కొనసాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అందుకోసమే తాము శాంతియుతంగా దీక్ష కొనసాగిస్తున్నామన్నారు. అంతే తప్పా వీఆర్ఏల అదనపు డిమాండ్లు ఏమి లేవన్నారు. కొనసాగుతున్న దీక్షలో ఇప్పటికే ఎంతో మంది వీఆర్ఏలు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ప్రభుత్వం స్పందించి చర్చలకు పిలవాలని, లేని పక్షంలో శాంతియుతంగా సమ్మె ఉధృతం చేస్తామనా న్నరు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ చాగంటి శివకోటి, కోరె శోభారాణి, కన్వీనర్లు రమేష్, సునిల్, కృష్ణప్రసాద్, శ్రీలత, జ్యోతి, రాజ్యలక్ష్మి, సారంగపాణి, సలీమ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిజెపి నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు కట్టయ్యపల్లికి చెందిని బిజెపి నాయకుడు కోరె మల్లయ్యను ఆ పార్టీ నాయకులు శనివారం సాయంత్రం పరామర్శించారు. మల్లయ్య తండ్రి కోరె కొమురయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి మదన్మోహన్‌రావు కట్టయ్యపల్లికి చేరుకొని ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బిజెపి జిల్లా నాయకుడు వనపర్తి మల్లయ్య, కుంబం కోమల్‌రెడ్డి, కక్కెర్ల రవీందర్‌గౌడ్, రామలింగం, రావుల తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు

## ఆసరా పెన్షన్ పత్రాల పంపిణి



నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని గురిజాల గ్రామంలో నూతన ఆసరా పెన్షన్ మంజూరిదారులకు పెన్షన్ డబ్బులను సర్పంచ్ గోడిశాల మమత సదానందంలు 225 మందికి, 700 మందికి, 925 మంది వికలాంగులకు వృద్ధులకు, వితంతువులకు, చేనేత, గీత కార్మికులకు, ఒంటరి మహిళలకు శనివారం దాదాపు ఇరువై లక్షల పైగా డబ్బులను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, పెన్షన్ దారులు బండారి సదానందం, కుమ్మరికుంట్ల రాములు, భాగ్య, నర్సింగం, రవీందర్, సాంబయ్య, కొమ్మాలు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం చేపట్టిన ఫౌండేషన్ సభ్యులు

చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండల కేంద్రం ప్రధాన రహదారిపై హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు శనివారం శ్రమదానం చేపట్టారు. స్థానిక పాతముగ్దుంపురం బస్టాండ్ ప్రాంతంలో గుంతలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో తమవంతు బాధ్యతగా శ్రమదానం చేసేందుకు హెల్పింగ్ హ్యాండ్స్ బాధ్యులు ముందుకు వచ్చారు. సిమెంట్ కంకర మిశ్రమంతో గుంతలను పూడ్చి చదును చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు మాట్లాడుతూ ఈ ప్రధాన రహదారి గుంతలు పడి అధ్వాన్నంగా మారిందన్నారు. వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నందున దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే రాత్రి పూట ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారిందన్నారు. దీనిపై స్థానిక శాసన సభ్యులు స్పందించి శాశ్వత మరమ్మత్తు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పాతముగ్దుంపురం గ్రామం నుండి పాపయ్యపేట క్రాస్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పుతో పాటు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి ననుమాస కర్ణాకర్, చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి తూటి శ్రీనివాస్, సభ్యులు సంకటి రాజేంద్రప్రసాద్ అల్లాడి భాస్కర్, కార్యదర్శి దొంతి సంతోష్, స్థానికులు ముత్యాల కుమార్, నాగపూరి రాజు, గోడిశాల మల్లయ్య, కుమారస్వామి, నాంపెల్లి కుమార్, భాస్కర్, నాంపెల్లి మల్లయ్య, నజీర్‌గౌష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

దుగ్గొండి, అక్టోబర్ 8, రపభాతవార్త



మండలంలోని బందంపల్లి గ్రామానికి చెందిన అంకెల్లి కట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దేశాయిపల్లి గ్రామానికి చెందిన చల్లా కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుల కుటుంబాలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో సర్పంచ్‌లు అంకెల్లి సునిత రవి, పాశం పోషాలు, ఎంపిటిసి మోర్తాల రాజు, నల్లబెల్లి శోభన్‌బాబు, నగనబోయిన తిరుపతియాదవ్, శ్రావణ్, నల్లకిషన్ తదితరులు ఉన్నారు.

## దసరా ఆత్మీయసమ్మేళనం సభను విజయవంతం చేయండి

పెండ్యాల హరిప్రసాద్



నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మేరు సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో నేడు జరుగు మేరు కులస్తుల దసరా ఆత్మీయ సమ్మేళనం వివాహ పరిచయ వేదిక కార్యక్రమంను వరంగల్ జిల్లాలోని మేరు కులస్తులు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ పిలుపునిచ్చారు. నర్సంపేట మేరు సంఘం భవనంలో జిల్లా ముఖ్య సలహాదారుడు గట్ల నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేరు కులస్తులు తమ కులవృత్తి అయిన టైలరింగ్ మీద ఆధారపడి జీవిస్తున్నారని, కట్టుపనిలో కంటి చూపు సమస్య ఎదురవుతున్నందున 50 సంవత్సరాలు నిండిన వారికి ప్రభుత్వం ఆసరా పింఛన్లను మంజూరు చేయాలని అన్నారు. అలాగే ప్రతి మేరు కుటుంబానికి పెద్ద మేకర్, జుకి కుట్టు మిషన్‌లను ఇవ్వాలని, బీసీ డీలో ఉన్న మేరు కులస్తులని బీసీ ఏలోకి మార్చాలని ప్రభుత్వ స్కూల్స్, హాస్టళ్లు, హాస్పిటల్స్‌లలో యూనిఫామ్స్ కుట్టు కొరకు మేరు కులస్తుల న్యాయమైన డిమాండ్స్‌ను ఉప్పల్ భాగాయత్‌లో జరుగభోయే మేరు కులస్తుల దసరా ఆత్మీయ సమ్మేళనం సభలో హాజరవుతున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యుల దృష్టికి తీసుకొని పోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మేరు కులస్తులు అధిక సంఖ్యలో హాజరై సమావేశంను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు మొలుగూరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గట్ల వాసు, సాంబయ్య, వెంకన్న, అడప లక్ష్మణ్, ఓదెల సురేష్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

దుగ్గొండి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరంలాంటిదని సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్ ఒడేటి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట తొగర్రాయి పోస్టాఫీస్లల్లో శనివారం నూతనంగా మంజూరైన వికలాంగులు వృద్ధులు,వితంతువులు ఒంటరి మహిళలకు పెన్షన్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీణ వర్గాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. ఆసరా పెన్షన్‌తో మనోధైర్యం కల్పిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి పోస్టుమాస్టర్ బోదె ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్, యార శ్రీనివాస్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవదిక సమ్మె శనివారం నాటికి 76వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలన్నారు. గ్రామాల్లో రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, సదానందం, రమేష్, శ్రీనివాస్, పైడయ్య, కుమారస్వామి, సుద్దపల్లి రాజు, సునిత తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన సర్పంచ్‌ని పదవి నుండి తొలిగించాలి

### -- దివ్యాంగుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు రాయబారపు రమేష్

*ములుగు టౌన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త*

ఆర్థిక కింద నిధుల లెక్కలు అడిగాడనే నెపంతో మహబూబ్‌నగర్ జిల్లాలోని హన్వాడ మండలంలోని పులుపోనిపల్లె సర్పంచ్ దివ్యాంగుడైన కృష్ణయ్యపై దాడి చేయడం సిగ్గుచేటని దివ్యాంగుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు రాయబారపు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శక పాలనను కొనసాగించిన సర్పంచ్ అయినట్లయితే ఆర్థిక కింద నిధుల లెక్కలు ఇవ్వాల్సి ఉండగా దాడి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొంది ంచాల్సిన ప్రజా ప్రతినిధే దివ్యాంగుడిపై చేయి చేసుకోవడం అన్యాయమని అన్నారు. సర్పంచ్‌ని పదవిని నుండి తొలిగించి దివ్యాంగుల్లో భరోసా కల్పించాలని. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆర్థిక పట్ల ప్రభుత్వ అధికారుల్లో అవగాహన కొరవడటం కాదని, అవినీతి అక్రమాలు బయటపడుతాయనే ఆక్రోశంతో దాడి చేసిన సంఘటనను ప్రజా సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలకతీతంగా సర్పంచ్ పదవి నుండి తొలిగించే వరకు పోరాటం చేయాలని పేర్కొన్నారు.



## వీఆర్‌ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ప్రజా సంఘాల జాక్ చైర్మన్ ముంజాల భిక్షపతి

*ములుగు టౌన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త*

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



సంఘీభావంగా ప్రజా సంఘాల జాక్ చైర్మన్ ముంజాల భిక్షపతి పాల్గొని మాట్లాడుతూ 76 రోజులుగా వీఆర్ఏలు నిరవధిక సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 39 మంది ఆత్మహత్య చేసుకున్న కూడా ప్రభుత్వంలో చలనం లేదని, వారి కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏల ఆత్మహత్యలకు కేసీఆర్‌ని బాధ్యులను చేస్తూ 302 కింద హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల సమస్యలు పరిష్క రించకుంటే మునుగోడు ఉప ఎన్నికల్లో వీఆర్ఏలను ప్రజలు గెలిపించుకోవాలని, సమస్యలు పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి అమ్జద్ పాషా, వీఆర్ఏల సంఘం ములుగు జిల్లా అధ్య క్షుడు పాండవుల మహేందర్, నరేష్, పరికిరాల మహేష్, రాంబాబు, సురే ష్, సాంబయ్య, కుమార్, అజ్మీర దాసు, నూనెగంటి లలిత పాల్గొన్నారు.

## ఆహార దినోత్సవ పోటీలు

### డిఈఓ జి.పాణిని

*ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :*

ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ఆహార కమీషన్ జాతీయ ఆహార భద్రత చట్టం రాష్ట్రంలో ఆహార భద్రత కోసం చేపడుతున్న చర్యలు పెంపొందించేందుకు సూచనలు తదితర అంశాలపై వ్యాసరచన, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, గోడపత్రికలు, లఘు వీడియోల రూపకల్పనపై పోటీలను నిర్వహించానున్నట్లు ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి.పాణిని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు తమ వ్యాసాలను వేయి నుంచి మూడు వేల పదాలు పవర్ పాయింట్ లో పాల్గొనే వారు 20,25 స్లైడ్స్, పోస్టర్లు ఏ,ఏ1,ఏ3 సైజుల్లో ఉండాలని సూచించారు. వీడియోలు మూడు నుండి ఆరు నిమిషాల నిడివి ఉండాలన్నారు. ఈ నెల 12 వ తేదీ లోపు డిఈఓ కార్యాలయానికి పంపించాలని ఆయన కోరారు.

## దళిత బంధులో అవకతవకలు జరుగనివ్వను

### లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి

*వెంకటాపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :*

దళిత బంధు విషయంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూస్తానని సర్పంచ్ గట్టు కుమారస్వామి అన్నారు. వెంకటాపూర్



మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో దళిత బంధు లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని గ్రామానికి చెందిన దళిత యువకులు వారం రోజులుగా డప్పులతో గ్రామంలో తిరుగుతూ నిరసన తెలిపి అంబేద్కర్ సెంటర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఎస్.కె తాజొద్దిన్ అక్కడికి చేరుకొని నిరసనకారులను, సర్పంచ్‌ని సమన్వయం చేసి చర్చలకు ఒప్పించారు. దీనితో గ్రామపంచాయతీ వద్ద శనివారం సర్పంచ్, వార్డు సభ్యులు, దళిత యువకులు, గ్రామ పెద్దలు హాజరై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దళిత బంధు లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## రాజు కుటుంబానికి గోవింద్ నాయక్ పరామర్శ

### రూ.3 వేలు, 50 కిలోల బియ్యం అందజేత

*ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామపంచాయతీ పరిధిలోని



రామయ్య పల్లె గ్రామంలో బానోతు రాజు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ. 3 వేలు, 50 కిలోల బియ్యం అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య అమర్ సింగ్, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ ఆదిరెడ్డి, నాయకులు అశోక్, వేల్పూరి సత్యనారాయణ, కుటుంబ సభ్యులు భూక్యా దేవేందర్, మోహన్, లింగ, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## దేవగిరిపట్నం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో దేవగిరిపట్నం ఉన్నత పాఠశాలలో 1992, 1993 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిన్ననాటి మధురానుభూతులు, జ్ఞాపకాలను పంచుకోవడం జరిగింది. అనంతరం పూర్వ విద్యార్థులచే అప్పటి ఉపాధ్యాయులు నంద, హుస్సేన్, కుమారస్వామి లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు సానికొమ్ము ఆదిరెడ్డి, ఏళ్ల మధుసూదన్, పవన్ కుమార్, ఎస్. రాజయ్య, ఇ. దేవేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సిరాజొద్దిన్, సునీత, శోభ, శైలజ, శ్రీలత, స్వరూప, పాల్గొన్నారు.



# ములుగు వార్త

## వీఆర్‌ఏల ధర్నా, రాస్తారోకో

*ఏటూరు నాగారం, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో వీఆర్ఏలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వీఆర్ఏల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ములుగు జేఏసీ ఆదేశానుసారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని వైజంక్షన్ నందు ఆరు మండలాల వీఆర్‌లు పాల్గొని శనివారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు పే స్కేలు అమలు చేయాలని, వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్లకార్డులు చేతబూని



నినాదాలు చేస్తూ రోడ్డు పై బైఠాయించి ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా వీఆర్ఏల జాక్ ప్రధాన కార్యదర్శి గంపల శంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన పే స్కేల్‌ను అమలు చేయాలని, అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏల కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించి తమ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం వీఆర్ఏల మండల అధ్యక్షులు జబ్బ నాగేశ్వరరావు, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు దుర్గం సత్యం, తాడ్వాయి మండల అధ్యక్షులు సాయిరి శ్రీని వాస్, మంగపేట మండల అధ్యక్షులు పాగ బాబు, వెంకటాపురం అధ్యక్షులు కంటెం బలరాములు, వాజేడు మండల అధ్యక్షులు కుందమల్ల సురేష్ మరియు గోగు విజయలక్ష్మీ, నాగరాజు, లావణ్య, శిరీష, అరుణ, సమ్మక్క, సత్యం, వెంకటయ్య, రాము తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

*మరిపెడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

ప్రతిపక్ష నాయకులు, ప్రజలు తమపై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని సర్పంచ్ చిత్తనూరి అనూష భర్త వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ రోజు పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు ప్రధానం చేశామన్నారు. నాగవెల్లి పద్మను కులం పేరుతో దూషించారని, పడిప డనివారు చేసిన తప్పులకు సర్పంచ్‌పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పూర్తి విచారణ జరిపి బాధితురాలికి తగు న్యాయం చేయాలని కోరుతున్నారు. గ్రామంలో ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని ఆకాంక్షించారు.

# చర్లతండాను పట్టించుకోండి మహాప్రభో..!

**రఘునాథపల్లి, అక్టోబరు 8, ప్రభాతవార్త:** మండలంలో నూతనంగా ఏర్పడిన యాపలగడ్డతండా గ్రామపంచాయతీ పరిధిలోగల చర్లతండాలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా ఇటీవల మంచిగా ఉన్న సీసీరోడ్డుపై మట్టిని పోసి తమ సొంతలాభంకోసం గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని చర్ల తండా గ్రామస్తులు ఆరోపించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ గోడును తండావాసులు ఎన్నిసార్లు అటు సర్పంచ్‌కు, ఇటు కార్యదర్శికి చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లు మొత్తం బురదమయంగా మారి వర్షపు నీరు వెళ్లడానికి సరియైన డ్రైనేజీ సౌకర్యం లేక నీరు ఇళ్లవద్దనే నిలిచి దోమలు, ఈగలతో ఇళ్లలో ఉన్న వారి ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తున్నాయని వారు అన్నారు. అదేవిధంగా తండా నుంచి గర్భిణీస్త్రీలు ఆస్పత్రులకు వెళ్లాలన్నా సరైన రహదారి సౌకర్యం లేక తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే రాజయ్య గతంలో రోడ్డు విషయంలో తండావాసులకు హామీ ఇచ్చి మర్చిపోయారని వారు ఈసందర్భంగా గుర్తుచేశారు. అటు అధికారులుగానీ ఇటు ప్రజాప్రతినిధులుగానీ చర్లతండాను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక ్తంచేశారు. నేతలకు ఎన్నికలప్పుడే గుర్తుండే చర్లతండా ఎన్నికల తరువాత వారికి గుర్తుండకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. తండాలో సరియైన డ్రైనేజీ సౌకర్యం లేక వర్షంపడటంతో రాత్రి అయ్యిందంటే చాలు ఇళ్లలోకిప ఆములు తేళ్ల రావడంతో పిల్లలు ఉన్న తల్లిదండ్రులు, పెద్దలు భయంతో గడపాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా మండల ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి తండాలో నెలకొని ఉన్న సమస్యలను తీర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కదిలివచ్చేవిధంగా తమ కార్యాచరణ ఉంటుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో గుగులోతు మోతీలాల్, శ్రీను, రాజు, సురేష్, గోపి, బద్రు, నరేష్,జ్యోతి,లక్ష్మణ్ పాల్గొన్నారు.





# అడవిలో కష్టాల్లో ఇప్పట్లో తీరేనా ....?

జలగలంఛ వద్ద దిగబడిన ఇసుక లారీ

అడవిలో ఇరువైపులా నిలిచిన వాహనాలు

గంటల తరబడి ప్రయాణికులు ఇబ్బందులు

నిర్లక్ష్యం చేస్తున్న హైవేశాఖ అధికారులు

జిల్లా కలెక్టర్ సైతం పట్టించుకోకపోతే ఎలా ..?

తాడ్వాయి - పసరా మధ్యలో తప్పని రోడ్డు సమస్య

**తాడ్వాయి, ప్రభాతవార్త :** మారుమూల గ్రామాల నుండి అత్యావసర పనులమీద పట్టణాలకు వెళ్ళిన ప్రయాణికులకు పనులు తీర్చుకుని తిరుగు ప్రయాణంలో పసరా తాడ్వాయి మధ్యలో తరచుగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అడవిలో లారీ దిగబడితే గంటల తరబడి అవస్థలు పడాల్సి వస్తుంది. ఈ కష్టాలు ఇప్పట్లో తీరేనా అని పలు గ్రామాల ప్రయాణికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయికు కూతవేటు దూరంలో గల జలగలంఛ వద్ద రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. దీంతో ఇసుక లారీలు దిగబడడం మూలంగా ఇరువైపులా వచ్చే వాహనాలు నిలిచిపోతున్నాయి. శనివారం సాయంత్రం ఇసుక లారీలు దిగబడడం మూలంగా పసరా నుండి జలగలంఛ వరకు, తాడ్వాయి నుండి జలగలంఛ వరకు లారీలు, కార్లు, బస్సులు చిన్న చిన్న వాహనాలన్ని అడవిలో నిలిచిపోయాయి. రాత్రి 7 గంటల వరకు కూడా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అడవిలో ప్రయాణికులకు ఎటు వెళ్దామన్నా వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. ఆకలి వేసి అన్నం దొరకక దాహంతో అలమటించిపోయారు. పోలీసులు చొరవ తీసుకుని తాడ్వాయి తహసిల్దార్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. దిగబడిన లారీని బయటకు తీసే ప్రయత్నం చేశారు. వారం రోజులకు ఒకసారి వర్షాలు కురిస్తే ఇదేవిధంగా లారీలు దిగబడడం, వాహనాలు నిలిచిపోవడం, వారం రోజులకు ఒకసారి ఇలాంటి సంఘటన తరుచుగా జరుగుతుంది. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని రోడ్డు సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు పలు దఫాలుగా కోరారు. అయినప్పటికి కలెక్టర్ సైతం పట్టించుకోకపోతే ఎలా ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయి నుండి పసరా మధ్యలో జలగలంఛ వద్ద రోడ్డు సమస్యను పరిష్కరించలేక పోతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.





# దళితుడిపై దాడి చేసిన సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

దళిత సంఘాల ఆధ్వర్యంలో అట్టుడికిన మండల కేంద్రం

పోలీసుల జోక్యంతో శాంతించిన సంఘాల నాయకులు

**నల్లబెల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త** దసరా పండుగ రోజు మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో తాటికాయల సూరయ్య అనే దళితుడిపై స్థానిక సర్పంచ్ కద్దూరి కట్టయ్య కులం పేరుతో దూషించడంతో పాటు మర్మాంగాలపై తన్ని గాయపర్చాడని ఆగ్రహం చెందిన దళిత సంఘాల నాయకులు మండల కేంద్రంలోని సర్పంచ్ కట్టయ్యను పదవి నుండి సస్పెండ్ చేయడంతో పాటు అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని శనివారం రాస్తారోకో నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత రత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కుల దుహంకారంతో దళితులపై దాడి చేసి గాయపర్చడంతో పాటు చెప్పడానికి వీలు లేని దుర్భషలాడని సర్పంచ్ కట్టయ్యపై పోలీసులు కఠినంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వం సర్పంచ్ పదవి నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రమే గాక ఆయా గ్రామాల్లోని ప్రజా సంఘాలు దళిత సంఘాలు, నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన వ్యక్తం చేసి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహించారు. దశలో మండల కేంద్రం ప్రజా సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో అట్టుడిగిపోయింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, పోలీస్ సిబ్బంది దళిత సంఘాల వద్దకు చేరుకొని సంఘాల నాయకులతో మాట్లాడటంతో నాయకులు శాంతించారు. గత మూడు రోజులుగా సంఘాల ఆధ్వర్యంలో దళితుడిపై జరిగిన దాడికి నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**గుండ్లపహాడ్‌లో....**

దసరా పండుగ రోజు గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన తాటికాయల సూరయ్య అనే దళితుడిపై స్థానిక సర్పంచ్ కద్దూరి కట్టయ్య దాడి చేసి మర్మాంగాలపై గాయపర్చడంతో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శనివారం గుండ్లపహాడ్ గ్రామంలోని గ్రామస్తుల మధ్య విచారణ చేపట్టారు. అనంతరం బాదిత కుటుంబానికి అండగా ఉంటామని సంఘాల నాయకులు హామి ఇచ్చారు. ఇలాంటి దుస్సంఘటనకు పాల్పడిన సర్పంచ్‌పై అట్రాసిటి కేసుతో పాటు కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించి అనంతరం ప్రత్యక్ష సాక్షులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ సభ్యుడు బానోతు సంగులాల్, పీస్ ఫర్ ఆల్ నేషన్ స్వచ్చంద సంస్థ ములుగు సీఈవో సాల్మాన్ రాజు, నల్లబెల్లి ఎంపిటిసి జన్ను జయరావు, పొడేటి సాగర్, బొట్ల నరేష్, పరికి కోర్నెల్, బట్టు సాంబయ్య, రత్నం, సుధాకర్, ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి పాల్గొన్నారు.



# గ్రామాల ప్రగతిపై సమగ్ర సమాచార నివేదికలు రూపొందించాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పంచాయతీ అవార్డులకొరకు జిల్లాలో జాతీయ బృందం పర్యటించనున్నందున గ్రామస్థాయిలో సాధించిన ప్రగతిపై సమగ్ర సమాచారం రూపొందించాలని అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాల సమాచారం, సంక్షేమ పథకాల సమాచార సేకరణపై సంబంధిత జిల్లా అధికారులు ఎంపీడీవోలకు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాచారం కొరకు జిల్లాలోని 12మండలాలకు తొమ్మిది టీమ్స్ ఏర్పాటు చేసి 281గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మండలానికి మూడు గ్రామపంచాయతీలను ఎంపికచేసి 130ప్రశ్నలను ఇస్తూ తగినట్లుగా సమాచారం ఏవిధంగా సేకరించాలో ఎంతవరకు నమోదు చేయాలో పూర్తిస్థాయిలో మండలస్థాయి అధికారులకు గ్రామస్థాయి సిబ్బందికి అవగాహన పరిచారు. అలాగే పలుప్రాధాన్యత అంశాలపై వాస్తవాలను సేకరించాలని నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జడ్పీసీఈవో ఇన్‌చార్జి వసంత, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, వైద్యాధికారి ఎ.మహేందర్, పంచాయతీ అధికారి రంగాచారి, పౌరసరఫరాల అధికారి రోజారాణి, సంక్షేమశాఖ అధికారిణి జయంతి, వ్యవసాయశాఖ అధికారి వినోద్, సీపీవో ఇస్మాయిల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ శ్రీనివాస్, విద్యుత్‌శాఖ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పోడుకు అటవీశాఖ కొర్రి

ఏజెన్సీలో సాగుతున్న పోడు సర్వే

అటవీశాఖకు అడుగడుగునా ఆటంకాలే

స్పెషల్ ఆఫీసర్ అప్పయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ ఉన్నప్పటికి కిరికిరే

ప్రభుత్వ ఆదేశాలను ఫారెస్టు అధికారులు బేఖతరు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** పోడు భూములు సర్వే చేసేందుకు అధికారులతో ఫారెస్టు అధికారులు గొడవ పడడం, సర్వే చేయనీయకపోవడం, కిరికిరి పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూముల సర్వే సాగుతున్నది. తాడ్వాయి స్పెషల్ ఆఫీసర్ అలెం అప్పయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ మండలంలోని నార్లాపురం, బయ్యక్కపేట, మేడారం గ్రామాలను సందర్శించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ఫారెస్టు అధికారులను పిలిచి ఆదివాసీ గిరిజనులు సాగుచేస్తున్న పోడుభూముల సర్వేను చేసేందుకు భూముల వద్దకు వెళ్ళారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అలెం అప్పయ్య, తహసిల్దార్ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ .. ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము భూముల వద్దకు వచ్చామని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్ళామని చెప్పారు. కానీ ఎలాంటి సమస్యను సృష్టించవద్దని కోరారు. అయినప్పటికి బీట్ అధికారులు, సెక్షన్ అధికారులు పదే పదే అడ్డుపడుతూ భూములను సర్వే చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారని, ఇది భావ్యం కాదని అన్నారు. ఇదేవిధంగా అడ్డుపడినట్లు అయితే జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు వారం రోజుల లోగా గిరిజనులు సాగు చేస్తున్న భూములు జాబితాను రూపొందించి కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సునీల్‌కుమార్, బయ్యక్కపేట సర్పంచ్ గుర్రం సరిత, పంచాయతీ కార్యదర్శి సునీత, బయ్యక్కపేట గ్రామస్తులు చందా పరమయ్య, కృష్ణారావు, చందా గోపాలరావు, ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## సేవ సామ్రాట్ అవార్డు అందుకున్న స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్



పోచమ్మమైదానం, అక్టోబర్ 8, ప్రభాతవార్త
వరంగల్ జిల్లాకి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్‌కి సేవా సామ్రాట్ అవార్డు లభిందించి. విస్డమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పోతన విజ్ఞాన పీఠంలో జరిగిన రాష్ట్ర స్థాయి అవార్డు కార్యక్రమంలో 60వ డివిజన్ కార్పోరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, డాక్టర్ పాములపర్తి రామారావు, సినీ నటులు రాజ్ కాంత్, గీత షా, ట్రస్ట్ సభ్యులచేతుల మీదుగా అవార్డు అందజేశారు. రత్న ప్రణయ్ సేవలను గుర్తించి అవార్డు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. మహబూబాబాద్ ఎల్ఐసీ కార్యాలయం అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రత్న ప్రణయ్ సేవ సామ్రాట్ అవార్డు రావడం పట్ల సంస్థ ఉద్యోగులు, కార్యాలయం సీనియర్ మేనేజర్ కే. వెంకటేశ్వర్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

పోచమ్మమైదానం, అక్టోబర్ 8, ప్రభాతవార్త
గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని తాటపర్తి రవీందర్ మనవని మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు తాబేలు వెంకట్ గౌడ్, కందిమల్ల మహేష్, నైనీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే



పోచమ్మమైదానం, అక్టోబర్ 8, ప్రభాతవార్త
రానున్న మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా శనివారం చౌటుప్పల్ మండలం, మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, ఇంచార్జ్‌లు కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ మండల పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగిందని అదేవిధంగా మునుగోడులో అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా, మండల కేంద్ర ముఖ్య నాయకులు, వరంగల్ తూర్పు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్‌జాబ్ మేళా ముఠా గుట్టు రట్టు

వరంగల్ క్రైం అక్టోబర్8 ప్రభాతవార్త:
నిరికుద్యోగుల అత్యాశను పెట్టుబడిగా చేసుకుని మోసాలకు పాల్పడతూ ఉధ్యోగాల పేరుతో లక్షల్లో దండుకుంటున్న ముఠాను వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందుతుల నుండి లక్షాపదివేల నగదు ఫేక్‌కాల్ లెటర్స్ అపాయ్‌మెంట్ లెటర్స్ మొబైల్ ఫోన్స్ స్వాదీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబందించి ఎ.సి.పి ఎం.జితెందర్ రెడ్డి వివరాలు వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకులం జిల్లాకు చెందిన సలాడి రామ్‌గోపాల్, అంకాల సుభాష్ ధర్మవరం ప్రసాద్, రజనీలు కలిసి కేంద్ర ప్రభుత్వం కు సంబందించి ఆయుశ్మాన్ అనే పథకం క్రింద స్టాప్ నర్స్, ఫార్మసిస్ట్, ల్యాభ్ టెక్నిషియన్స్, ఉధ్యోగాలు ఇప్పిస్తానని పేపర్‌లో నకిలీ ప్రకటనలు ఇచ్చి నిరుధ్యోగుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూల్ చేశారు. నిందుడు గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఇరువై కేసుల్లో



ఉన్నాడని తెలిపారు. నిందుతులను పట్టుకోవడంలో ప్రతిభకనపరిచిన టాస్క్‌ఫోర్స్ సిబ్బ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్. నరేష్. ఎస్సై నిసార్ పాషా, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, అలీ, రాజేశ్, బిక్షపతి, రాజు, శ్రవణ్, కుమార్ లను అభినందించారు.

## సమిష్టి కృషితోనే బిఎన్‌అర్‌కెఎస్ అభివృద్ధి



మామునూరు అక్టోబర్ 8ప్రభాతవార్త:
భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం బిఎన్‌అర్‌కెఎస్ వ్యవస్థాపకులు రాష్ట్ర కమిటి అధ్యక్షులు కామల్ల అయిలయ్య ఆదేశాల మేరకు హైదరబాద్‌లో ఎస్.రావు హాల్‌లో జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో వరంగల్ హన్మకొండ జాల్లా కార్మిక నాయకులు పాల్గోనడం జరిగింది. ఈ సమవేశంలో కార్మికుల సంఘం నాయకులు మాట్లాడుతూ బిఎన్అర్ బలోపేతం సమిష్టి కృషితోనే సాధ్యమని కార్మికుల ఐక్యతతోనే కార్మికసంక్షేమ పథకాల లబ్ది చేకూరుతుందని కార్మికలకు భవన నిర్మాణంకు సంబంధించిన విషంయలో నిజమైన కార్మికులు నిలువు దోపిడి కాకుండ లేబర్ ఆఫిసర్ల సహకారం అందించాలని కార్మికుల సమస్యల పరిష్కారణ ఈ నెల కలెక్టర్ లకు వినతి పత్రం ఇవ్వాలని తీర్మానించారు. అనంతరం బిఎన్అర్ కెఎస్ రాష్టా కార్యదర్శి పి.కుమార స్వామి, వరంగల్ జిల్లా కన్వినర్ గా చిలువేరు రాజేందర్, హన్మంకొడ డివిజన్ కన్వినర్‌గా జి.నరేందర్ లను కామల్ల అయిలయ్య రాష్టా కార్మికుల సంమక్షంలో నియంమిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె ఆలీ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మూలవీర నర్సింహులు, కోశాధికారి పల్లమ్ అంకమ్ రావు జిల్లా కార్యధర్శి ఎండి.అజీముద్దిన్ జిల్లా నాయకులు చందు ఎర్ర ప్రేమ్, షేక్ అక్బర్ పోశాలు కార్మికులు తదితరులు పాల్గోన్నారు.

## కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ అండ

### రూ.2 లక్షల చెక్కు అందజేత

మహాముత్తారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త
మండలంలోని సింగంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జాగరి రమేష్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కాగా రమేష్‌కు బిఆర్ఎస్ సభ్యత్వం ఉండగా వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, రైతుబంధు మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్ చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్‌కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సింగంపల్లి సర్పంచ్ బంధం స్వరూప, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు అట్టెం రమేష్, బిసీ సెల్ మండల అధ్యక్షుడు చీకట్ల లింగయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకులు దాసరి జంగు, జాడీ రాజేష్, బంధం నాగార్జున్, బంధం శ్రీను, ఆవుల రాజేందర్, సింగంపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



పోచమ్మమైదానం, అక్టోబర్ 8, ప్రభాతవార్త
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవి ఆలయాన్ని శనివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి మాధవి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తికి ఆలయ ఈఓ శేషుభారతి, అర్చకులు మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. వారు ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు జస్టిస్ మాధవి కుటుంబ సభ్యులకు అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి మహదాశీర్వచనం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు సిద్ధం రాజు



ఖిలావరంగల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ఖిలా వరంగల్ పడమరకోట 37వ డివిజన్‌కు చెందిన వెలుపల భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు సిద్ధం రాము అంతేకాకుండా మృతుని కుటుంబానికి అండగా ఉంటానని ఈ సందర్భంగా వారికి క్వింటా బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో సునీల్ శ్రావణ్, స్టాలిన్, శ్రీధర్, సిద్ధు, సాగర్, అనిల్, శ్రీకాంత్, పాల్సన్, రాహుల్, విజయ్ వంశీ, పవన్, అవినాష్, బోరిగం రమేష్, మరుపాక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్అర్ కెఎస్ జిల్లా కన్వినర్‌గా చిలువేరు రాజేందర్



మామునూరు, ప్రభాతవార్త :
తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం,వరంగల్ జిల్లా కన్వినర్‌గా చిలువేరు రాజేందర్ ను నియామిస్తూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలయ్య రాష్ట కమిటి సమక్షంలో ప్రకటించారు. ఈ సంధర్భంగా కన్వీనర్‌గా ఎన్నికైన చిలువేరు రాజేందర్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన కామల్ల అయిలయ్య రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులకు రాష్ర ప్రచారకార్యదర్శి వేముల కొండ సంపత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మిక సంఘం అభివృద్ధికోసం తన వంతు కృషిచేస్తానని సంఘ నియమాలకు లోబడి నడుచుకుంటానని ఈ సంధర్భంగా ఆయన తెలిపారు.

జనగామ వార్త

## శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామికి వెండి దండం, నైవేద్య పళ్లెం బహుకరణ

**పాలకుర్తి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారికి భక్తులు వెండి దండం, వెండి నైవేద్య పళ్లెం బహుకరించినట్లు ఆలయ ఈవో ఎన్.రజనీకుమారి తెలిపారు. శనివారం హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన భక్తుడు కర్నాటి శాంతన్, రవళి దంపతులు 212గ్రాముల వెండితో (రూ.16 వేల విలువైన) వెండి దండం, హైదరాబాద్ గచ్చిబౌలికి చెందిన మరో భక్తుడు గుమ్మడవెల్లి నరేందర్-ఇందిర దంపతులు 515 గ్రాముల (రూ.31వేల విలువైన) వెండి నైవేద్య పళ్లెం బహుకరించినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం

**జఫర్‌గడ్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

జఫర్‌గడ్ మండలకేంద్ర శివారు వడ్డేగూడెం గ్రామానికిచెందిన ఎల్మకంటి



నరేందర్ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబానికి మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు టీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు మోహన్‌రావు, ముజీబ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు ఉపస్వామి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బీఆర్‌ఎస్ మండలరైతు వర్కింగ్ ప్రెసిడెంట్‌మృతి

**రఘునాథపల్లి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

మండలంలోని కోమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని చింతలగూడెం గ్రామానికిచెందిన బీఆర్‌ఎస్ మండల రైతు వర్కింగ్ ప్రెసిడెంట్ కంసాని మధుసూదన్‌రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. బీఆర్‌ఎస్‌పార్టీని మండలంలో బలోపేతం చేయడంలో కృషి చేశారని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తంచేశారు. మధుసూదన్‌రెడ్డి భౌతిక కాయాన్ని మండల అధ్యక్షులు వారాల రమేష్, మండల ప్రధాన కారయదర్శి ముసిపట్ల విజయ్, నాయకులు తాటికొండ వెంకటేష్‌యాదవ్, దొనికెల రమాదేవి, మేకల మురళి సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.



## దివ్యాంగుడిని దూషించిన సర్పంచ్‌ను పదవినుంచి శాశ్వతంగా తొలగించాలి

**పాలకుర్తి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

దివ్యాంగుడిని దూషించిన సర్పంచ్‌ను శాశ్వతంగా పదవినుంచి తొలగించాలని నవతెలంగాణ దయన్న దివ్యాంగుల సేవాసంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని పుల్పోనిపల్లి గ్రామానికి చెందిన కిష్టయ్య అనే దివ్యాంగుడు గ్రామపంచాయతీ నర్సరీలో 2020 ఏప్రిల్‌నుంచి 2022 ఆగస్టు వరకు చేపట్టిన అభివృద్ధి ఖర్చు, చేపట్టిన నిధుల వివరాలను ఆర్టీఐ ప్రకారం పంచాయతీ కార్యదర్శిని కోరగా ఈ విషయం తెలుసుకున్న గ్రామసర్పంచ్ శ్రీనివాసులు, కిష్టయ్య ఇంటికి వెళ్లి దౌర్జన్యం చేయడం జరిగిందన్నారు. ఈసంఘటనపై స్పందించిన కలెక్టర్ సర్పంచ్‌ను సస్పెండ్ చేయడం హర్షణీయమన్నారు. సర్పంచ్‌ను శాశ్వతంగా పదవినుంచి తొలగించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అంజయ్య, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, బొంకూరి ఉప్పలయ్య, యాదగిరి, బి.సోమన్న, డి.వెంకన్న, మధు,యాకన్న పాల్గొన్నారు.



## మునుగోడులో బీఎస్‌పీ అభ్యర్థిని గెలిపించాలి

**జనగామ, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

జనగామ జిల్లాకేంద్రంలో బీఎస్‌పీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి జేరిపోతుల కుమార్ అధ్యక్షతన స్థానిక విజయఫంక్షన్‌హాల్‌లో జిల్లా ముఖ్యకార్యకర్తల అత్యవసర సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జి నీర్మాల రత్నం హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర అధయక్షులు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీన్‌కుమార్ రాష్ట్రంలో బీసీలకు 60నుంచి 70అసెంబ్లీ సీట్లు బీసీలకు ఇస్తామని, బీసీలకు రాజ్యాధికారంలో వాటాలు తెస్తామనే నినాదంతో మునుగోడు ఉప ఎన్నికలో అభ్యర్థి ఆందోజు శంకరాచారిని ప్రకటించడం జరిగిందన్నారు. మూడుపార్టీల అభ్యర్థులు రెడ్డిసామాజికవర్గానికి చెందిన వారిని నిలబెట్టడం జరిగిందని, బీఎస్‌పీ పార్టీ మాత్రం బీసీ అభ్యర్థిని ప్రకటించడం మునుగోడు ప్రజలు 75సంవత్సరాల చరిత్రలో బీసీ అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు పరిపాలనలో అసమర్థులుగా చిత్రీకరించడమే అగ్రవర్ణ ఆధిపత్యనాయకుల కుట్రలో భాగమన్నారు. మునుగోడు గడ్డను బీఎస్‌పీ అడ్డగా చేసే దిశగా పయనిస్తూ మాయావతికి బహుమతిగా అందోజి శంకరాచారిని ఎమ్మెల్యేగా గెలిపించి బహుమతిగా అందించే దిశగా బహుజన సమాజ్‌పార్టీ జిల్లానాయకులు ముందుకు వెళ్లుతున్నారన్నారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరుగు మహేందర్, రొడ్డసుధాకర్, గూడూరు రాజ్, బక్క మారయ్య, రొడ్డ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మహాదీక్షకు తరలిన హిందూసంఘాలు

**జనగామ టౌన్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

రాజాసింగ్‌పై పెట్టిన పీడీయాక్టు రద్దుచేయాలని జనగామ జిల్లానుంచి హిందూసంఘాల నాయకులు తరలివెళ్లారు. శనివారం జనగామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జెండా ఊపి వాహనాలను హిందూ సంఘాల ప్రతినిధులు మంచాల రవీందర్, గునిగంటి రామకృష్ణ, బచ్చుబాలనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే రాజాసింగ్ మీద కక్షకట్టి అరెస్టుచేసి వారి మీద పెట్టిన పీడీయాక్టును నిరసిస్తూ శనివారం హిందూసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాదీక్షకు జనగామ నుంచి హిందూసంఘాల ప్రతినిధులు తరలివెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో పులిగిల్ల ఉపేందర్, కూరోజు సదానందచారి, రవీందర్, ముక్కస్వామి, దడిగె జంపన్న, యాసారపు గుజ్జుల కుమారస్వామి, అంజయ్య, గండినాగరాజు, నరేందర్, మంగ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపూర్ గ్రామంలో అట్రాసిటీ కేసుపైవిచారణ

**- అట్రాసిటీ కేసుపై విచారణ చేపట్టిన ఏసీపీ**

**రఘునాథపల్లి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసుపై స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ డి.రఘుచందర్ శనివారం విచారణ చేపట్టారు. ఇబ్రహీంపురం గ్రామంలో ఈనెల 3న సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా దళితమహిళ మేకల రమ్యశ్రీని అదే గ్రామానికిచెందిన కాసర్ల అంజమ్మ, కాసర్ల నర్సమ్మ, పోకల భాగ్యలక్ష్మి, దామెర సుజాత కులంపేరుతో దూషించి అవమానపర్చగా, బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నలుగురిపై అట్రాసిటి కేసునమోదు చేసిన విషయం విదితమే. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపురం గ్రామంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ శనివారం అట్రాసిటీ కేసుపై విచారణ చేపట్టి సంఘటనకు సంబంధించిన వివరాలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జనగామ రూరల్ సీఐ సంతోష్, ఎస్‌ఐ వీరేందర్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



## పామ్ ఆయిల్‌తోటల సాగువైపు రైతులు మొగ్గుచూపాలి

**పాలకుర్తి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

రైతులు అధికలాభాలు సాధించాలంటే ఫామ్ ఆయిల్ తోటలసాగువైపు మొగ్గు చూపాలని జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని ముత్తారం గ్రామంలో ఫామ్ ఆయిల్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆయిల్ దిగుబడిని పెంచుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, పామాయిల్ తోటల సాగుకు తెలంగాణ భూములు సారవంతమైనవని తెలిపారు. ఒక ఎకరం భూమిలో 60పామాయిల్ మొక్కలు సాగు చేసుకోవచ్చని, మూడు సంవత్సరాల కాలవ్యవధిలో పంట దిగుబడి మొదలవుతుందని తెలిపారు. పామ్ ఆయిల్ పంటను సాగు చేయాలనే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నర్సరీల ద్వారా ఉచితంగా మొక్కలు అందచేస్తుందని, రవాణా ఖర్చు మాత్రమే రైతులు భరించాలని తెలిపారు. అంతేగాకుండా ఫామ్ ఆయిల్ పంటను సాగుచేసే రైతులకు 80శాతం డ్రిప్ సబ్సిడీ కూడా లభిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశంతో జనగామ జిల్లాలో అధిక మొత్తంలో రైతులు ఫామ్ ఆయిల్‌పంటసాగు వైపు మొగ్గు చూపేలా రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు కృషి చేస్తున్నారని అన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

**-అటవీశాఖ కాటారం**

**ఇంచార్జ్ రేంజర్ వి.మధుబాబు**

*కాటారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

వన్యప్రాణుల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అటవీశాఖ కాటారం ఇంచార్జ్ రేంజర్ వి.మధుబాబు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా మహదేవపూర్ అటవీశాఖ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం, పెగడపల్లి, మహదేవపూర్, పలిమెల అటవీశాఖ రేంజ్ సిబ్బంది పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..వన్యప్రాణుల సంరక్షణతో పాటు




అడవుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అడవుల సంరక్షణతో వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. కేవలం అటవీ అధికారులతో మాత్రమే ఈసంరక్షణ సాధ్యం కాదని దీనిలో ప్రజలందరూ భాగస్వాములైతేనే సాధ్యమన్నారు. అటవీప్రాంతాన్ని సంరక్షించడంతో పాటు వన్యప్రాణులను సైతం రక్షించాలని సూచించారు. ప్రజలతో మమేకమై పని చేసినప్పుడు అటవీ సంరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, భవిష్యత్‌లో అటవీ సంరక్షణ కోసం వేగులను ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ కాటారం ఇంచార్జ్ రేంజర్ వి.మధుబాబు, పెగడపల్లి ఇంచార్జ్ రేంజర్ హట్కర్ రమేష్, అటవీ సెక్షన్ అధికారులు అంజయ్య, హనుమంతు, రెహ్మత్ ఖాన్, కాటారం, పెగడపల్లి, మహదేవపూర్, పలిమెల అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.






## యువకునికి అండగా ఛత్రపతి శివాజీ యూత్

*మల్హర్‌రావు, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూర్ గ్రామానికి చెందిన సుంకె జగదీష్ ఇటీవల కడుపు నొప్పితో బాధపడుతూ తీవ్ర అనారోగ్యానికి గురై ఓప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు అండగా నిలిచారు. శనివారం జగదీష్ ఇంటికి వెళ్లి పరమార్శించి తమవంతుగా రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో శ్రీకాంత్, ప్రశాంత్, సాగర్, చింటూ, దేవేందర్, వినయ్, బాసు, మధూకర్, సజ్జన్, మధూకర్‌చ దేవేందర్, శశివర్ధన్, అశోక్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా జెడ్పీటీసీ సాగర్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్ జన్మదిన వేడుకలను పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని చింతకుటం రామయ్యపల్లి గ్రామంలో బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే చల్లగరిగ గ్రామం నాయకుడు కొల్లూరి అశోక్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సాగర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తాటిగూడెం గ్రామానికి చెందిన కొమరం రామయ్య సతీమణి మాణిక్యం (50) గత కొన్నిరోజులుగా క్యాన్సర్ వ్యాదితో బాదపడుతుండగా.అదే గ్రామానికి చెందిన యూత్ సభ్యులు దారి ఖర్చుల కోసం ఆమెకు రెండు వేలరూపాయలు ఆర్ధిక సహాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గొగ్గలి కృష్ణ,కొమరం కాంతారావు,దుర్గం సంజీవ తధితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

**సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్8:*

సాగులో ఉన్న పోడు భూములన్నింటికి హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. ఆయన శనివారం రేగుల గండి గ్రామంలో జరిగిన పోడు సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అర్హులందరికి పట్టాలు ఇవ్వాలన్నారు. మణుగూరు మండలంలో సమగ్ర సర్వే జరిపి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ధరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలన్నారు. గతంలో వేసిన అటవీ హక్కుల కమిటీలను రద్దు చేయవద్దన్నారు.శాటిలైట్ మ్యాప్‌ల పేరిట గిరిజనులను వేధించడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందన్నారు. పోడు సాగుదారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండి రమేష్, గుండి భీమయ్య, వీరయ్య, మడకం దేవయ్య, దేవ తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్‌ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*నెక్కొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన వీఆర్‌ఏల సమ్మె శనివారం నాటికి 76వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హులైన వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని ఇట్టి డిమాంమ్లు ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చేంత వర్కఉ ఇదే విధంగా సమ్మెను కొనసాగిస్తామని రాష్ట్ర వీఆర్‌ఏలు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమ్మెలో జెఏసీ చైర్మన్ రాపోలు నర్సయ్య, జెఎసి కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్, నెక్కొండ మండల జెఎసి చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, కన్వీనర్ మహ్మద్ సహారా తదితర వీఆర్‌ఏలు పేర్కొన్నారు.



# ఉన్నత విద్య..అవినీతి రహిత సమాజానికి మార్గం

**-జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్**

*కాటారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త*



సమాజంలో ఉన్నటువంటి అవినీతి చీడను తొలగించి, అవినీతి రహిత సమాజంగా తీర్చిదిద్దాలంటే ఉన్నత విద్య ద్వారానే సాధ్యమవుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ..ఏప్రభుత్వం అధికారంలో ఉన్న, ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన అవినీతి రహిత సమాజ స్థాపన అసాధ్యమవుతుందని అన్నారు. నేటి సమాజం ఉన్నత సామాన్యులకే అందకారంగా అందని ద్రాక్షలాగానే మారిపోయిందని, కేవలం అంగ, అర్ధ బలం ఉంటే చాలు కనీసం ధ్ధంలేకపోయినా ఎక్కువ శాతం వ్యక్తులు నేటి ప్రజాస్వామ్యంలో రాజకీయ పదవులు పొంది అందలం ఎక్కుతుండడం అత్యంత దుర దృష్టకరం అని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రజలు నాయకులు ఇచ్చే డబ్బులకు, మద్యానికి తలొగ్గకుండా అత్యంత వివేకంగా ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకొని ఉన్నత చదువులను చదువుకున్న సామాన్యులకు రాజకీయ అధికారం కట్టబెడుతూనే అవినీతి రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు.

## కూరగాయల వ్యాపారులపై పోలీసులకు ఫిర్యాదు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్8:*



మణుగూరు పట్టణంలో కూరగాయల వ్యాపారులు పాట కొట్టు పేరుతో కూరగాయలు అధిక రేట్లకు విక్రయిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కర్నె రవి మణుగూరు సీఐకి ఫిర్యాదు చేసినట్లు శనివారం తెలిపారు. మణుగూరులో కూరగాయల వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు ధరలు పెంచుతున్నారని, వ్యాపారులపై చర్యలు తీసు కుని ధరలు నియంత్రణ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.




## డివిజన్ కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, అక్టోబర్ 08, ప్రభాతవార్త*



ఆదివాసీ నాయక్‌పోడ్ సేవా సంఘం భూపాలపల్లి డివిజన్ కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార ్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి పోచయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు ముంజం సారయ్య ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడుగా కల్నేని సాంబయ్య, ప్రధాన కార్యదర్శి పెద్ది పోషయ్య, ఉపాధ్యక్షుడు చేనేని ఓదెలు, బిముని రాజు, కోశాధికారి ఇరుమాల్ల సమ్మయ్య, కార్యదర్శి మేకల లచ్చిపతి, గంప వెంకటేష్, సహాయ కార్యదర్శి గంటమరి సారయ్య, కమిటీ సభ్యులు తైనేని చంద్రం, మూడేత్తుల దేవేందర్, మేకల వీరన్న, రెడ్డి తిరుపతి, బొడ్డు సదయ్య, చింతల లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బద్ది పోచయ్య, ఎంపిటీసీ బొడ్డు సమ్మయ్య, బీముని శరత్, వెంకటరాజం, బిముని సారయ్య, రెడ్డి రాములు, బొడ్డు లక్ష్మణ్, బీముని రమేష్, గాదె సుధాకర్, గంప వెంకటేష్, మేకల తిరుపతి, చింతల భీమయ్య, చింతల దేవేందర్, ముంజం రాజేందర్, రాజు, కళ్యాణ్, పెరుమాండ్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ అనుమానస్పదంగా మృతి

*భూపాలపల్లి, అక్టోబర్ 08, ప్రభాతవార్త*



గణపురం మండలం మైలారం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ రాగుల సంతోష్ (27) అనుమానస్పదంగా మృతి చెందాడు. భూపాలపల్లి పట్టణంలోని రిలయన్స్ సమీపంలోని అటవీ ప్రాంతంలో సంతోష్ మృత దేహంను గుర్తించగా ఎస్ఐ రామక్రిష్ణ ఆద్వర్యంలో పోలీసుల బృందం పరిశీలన చేసింది. కాగా సంఘటన స్ధలంలో ఆత్మహత్యకు వినియోగించిన క్రిమిసంహారక మందు డబ్బా లభించిందని ఎస్ఐ తెలిపారు. కాగా ఈ విషయంలో విచారణ చేపట్టినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేక మరే విషయంలో చనిపోయాడ అనే విషయంలో విచారణ చేపట్టినట్లు, పోస్టు మార్టమ్ రిపోర్టు అనంతరం వివరాలు తెలుస్తున్నాయని వెల్లడించారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు

*కొత్తగూడెం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*

పాత కొత్తగూడెం డబుల్‌బెడ్‌రూం ఆవరణలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల ముగింపు అనంతరం బారీ అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహజంచారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకుడు కేవీ రంగాకిరణ్, తహసీల్దార్ రామకృష్ణలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోములు, దొప్ప రామారావు, పసల రామకృష్ణ, ఈడుపుగంటి విజయకుమార్, జల్లారపు శ్రీనివాస్, చింతలచెర్వు శ్రీనివాసరావు, సత్యనారాయణలు పాల్గొన్నారు



# హృదయాలు కదిలే..జ్ఞాపకాలు మిగిలే

*మొగుళ్లపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతంలోనే ఉంటాయి. ఓమధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 26 ఏండ్ల తరువాత కలుసుకొని ఆనందంగా గడిపారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్తులు శనివారం ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని నిర్వహించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డావారు..ఎన్నో ఏండ్ల తరువాత ఒకరినొకరు కలుసుకొని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంతోషాలను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి



ఆశీర్వాదాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..తమలాంటి ఎంతో మంది విద్యార్థులకు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించు కోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు ఐత రాజయ్య, రాజిరెడ్డి, ఓదేలు, మోహనరావు, అజిత్ పాషా, సాంభయ్య, హరినారాయణ, విద్యార్థులు ఎర్రబెల్లి పున్నంచందర్, రావు, రమేష్, శ్రీధర్, శివాజీ, నరసింహ రాములు, రవి, సుజాత, నాగలక్ష్మీ, నిర్మల, వకుల, జ్యోతి, జ్యోతిర్లత, కవిత, పుష్పనీల తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో కేసీఆర్ పాత్ర చారిత్ర్మాక అవసరం

### -విలేఖరుల సమావేశంలో

### ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

*కొత్తగూడెం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*

దేశ రాజకీయాల్లో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మక అవసరమని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బీజేపీ అరాచకాలను ఎదిరించేందుకు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్పు చేశారని, భారత ప్రధానిగా కేసీఆర్‌కు అన్ని విధాల అర్హుడేనని, తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్‌మోడల్ అని అన్నారు. ప్రాంతీయ పార్టీలను బలహీనపరిచేందుకు బీజేపీ కుటిల యత్నాలు చేస్తున్నారని, తెలంగాణ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని అన్నారు. దేశ వ్యాప్తంగా తెలంగాణ పథకాలను కేసీఆర్ నాయకత్వంలో



అమలు చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. తెలంగాణకు రావాల్సిన రూ.12 వేల కోట్ల నిధులను బీజేపీ విడుదల చేయకుండా అడ్డుకుంటుందని, దేశాన్ని అన్నపూర్ణగా మార్చే ప్రధాని కావాలని, కేసీఆర్ సంకల్పం గొప్పదని అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖం ారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీ బాదావత్ శాంతి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


## పేదలకు అన్నదానంతో భగవత్ సత్కార్యం జరుగుతుంది: ఎమ్మెల్యే

*పాల్వంచ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*



పేదలకు అన్నదానం చేస్తే భగవంతుని సత్కారం జరుగుతుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు., పాత పాల్వంచ గడియకట్టలోని శ్రీ షిరిడీ సాయిబాబా భజన మందిరంలో 5 రోజుల పాటు వైభవంగా జరిగిన షిరిడీ సాయిబాబా 104వ పుణ్యతిథి మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరిరోజు ఏరారప్టఉ చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, డీసీఎంఎస్ వైస్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, మంతపురి రాజుగౌడ్, బరపటి వాసుదేవరావు, మహిపతి రామలింగం, పూసల విశ్వనాథం, పాశం నాసరయ్య, గుడిపాటి నాగేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు, వెలివెంటి సుబ్రహ్మణ్యం, ముత్యాలరమణమూర్తి, పాశం గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## డీసీహెచ్‌ఎస్‌ను సన్మానించిన గిరిజన, బీసీ సంఘాల నాయకులు



*చంద్రుగొండ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలానికి చెందిన గిరిజన, బీసీ సంఘాల నాయకులు జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు నాయక్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను పణంగా పెట్టి ఎంతో మంది ప్రాణాలను కాపాడారని కొనియాడారు. డీసీహెచ్ఎస్‌గా పదోన్నతి సాధించినందుకు శాలువ కప్పి సత్కరించారు. ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కేశవ్ నాయక్, మోహన్ నాయక్, బొర్రా సురేష్, కాక మహేష్, సున్నం సీతారాములు, ఓర్సు రామకృష్ణ పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలో అధికారి పనితీరుపై భగ్గుమంటున్న సంఘాలు

**- పండుగ రోజు గిరిజన వసతి గృహంలో దావతులు**

**- గత రెండురోజుల నుండి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ అధికారి బాగోతం**

**- పోలీస్ స్టేషన్‌లో సంఘాల నాయకులు ఆ అధికారిపై ఫిర్యాదు**

**- కేసును విరమించుకోవాలని ఒత్తిడి చేస్తున్న సిబ్బంది**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో ఈ నెల 5న దసరా పండుగ రోజు వసతి గృహానికి ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంటు సోమా నాయక్ అనే వ్యక్తి కొంతమంది సిబ్బందితో మాంసాహారంతో దావతు చేసుకున్నట్లు స్వయంగా లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడా రమేష్ అనే వ్యక్తి ఫోటోలు తీయడమే కాకుండా సోమా నాయక్, రమేష్‌ల మధ్య వారి భాషలలో ఆసక్తికరమైన దుర్భాషణలు చోటుచేసుకున్నట్లు గత రెండురోజుల నుండి సోషల్ మీడియాలలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ సంఘటనపై వెంటనే సంఘ నాయకులు రమేష్ అనే వ్యక్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లో తనను అవమానించే విధంగా అధికారి సోమా నాయక్ దుర్భాషలాడాడని అతనిపై ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ఈ విషయంపై కొన్ని సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదును విరమించుకోవాలని ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా శనివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపాన ఉన్న బాబాగుట్ట ప్రాంతంలో జరిగిన సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వసతి గృహాల్లో జరిగిన అసాంఘీక కార్యకలాపాలపై ఉన్నతాధికారులు విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.



## స్వరాష్ట్ర సాధన కోసం బంజారులు ముందుండి పోరాడారు

**- లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

ఆనాడు దేశానికి స్వాతంత్ర్యం రావడం కోసం లంబాడ గిరిజనులు నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో అనేక ఉద్యమాలలో ముందుండి పోరాడిన బంజారుల సమస్యలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిషా ్కరం చూపాలని లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో పట్టణాధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో జరిగిన తొలి మలి దశ ఉద్యమాలలో కూడా బంజారులు ప్రధాన భూమిక పోషించారని ఆనాడు దివంగత ఇందిరాగాంధీ ఎస్టీలుగా గురి ్తంచడం జరిగిందని అనంతరం సోనియా గాంధీ ఆధ్వర్యంలో ప్రత్యేక కృషితో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసుకోవడం జరిగిందన్నారు. సంఘ జాతీయ వ్యవస్థాపకులు తేజావత్ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసి తండాలను గ్రామ పంచాయితీలుగా, 10 శాతం రిజర్వేషన్ సాధించుకున్నామన్నారు. రాహుల్ గాంధీ యాత్రకు మా జాతి ముద్దు బిడ్డ అయిన తేజావత్ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో ఈ నెల 24న తెలంగాణకు వస్తున్న క్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాలు ఘనస్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు వెంకట్ నాయక్, బోడ రవి నాయక్, బాలాజి, ఆంగోతు హంక్లి, రాధా, బద్రి, కాంతి, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులు ఉద్యమాల ద్వారానే సాధ్యం

**- సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్**

*మహబూబాబాద్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమాలతోనే సాధ్యమవుతుందని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్మికుల సంఘాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి మహబూబాబాద్ జిల్లా 2వ మహాసభను తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఈ నెల 30న నిర్వహిస్తున్నామని ఈ సభకు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని, అదేవిధంగా నవంబర్ 6, 7, 8 తేదీలలో రాష్ట్ర మహాసభలు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని సిపిఐ జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 14వ తేదీన విజయవాడలో జరిగే బహిరంగ సభకు కార్మికులు అధిక సంఖ్యలో కదిలి రావాలని కోరారు. ఈ సమావేశంలో రేశపల్లి నవీన్, మంద శంకర్, పెరుగు కుమార్, వెలుగు శ్రావణ్, వెంకన్న, లక్ష్మీనర్సమ్మ, శేఖర్, శ్రీనివాస్, జకరయ్య, రాము, బిచ్చు, సోమయ్య, శ్రీనివాస్, రమణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.




# పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి**


*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరించినప్పుడే మున్సిపాలిటీలోని వివిధ వార్డుల ప్రాంతాలు శుభ్రంగా ఉంటాయని మున్సిపల్ చైర్మన్ డా॥ పాలా ్వయి రాంమోహన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 19వ వార్డు ప్రాంతంలో రోడ్లను, ఇతర ప్రాంతాలలోని చెత్త, చెదారం శుభ్రతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ రోడ్లన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని వివిధ దుకాణాల యజమానులు కూడా చెత్తను రోడ్లపై వేయకుండా శుభ్రతకు సహకరించాలని కోరారు.

**.........మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సమీక్ష**

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశుభ్రత, తదితర అంశాలపై మున్సిపల్ చైర్మన్ డా॥ పాలా ్వయి రాంమోహన్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో డి. ఉపేందర్, ఏఈ సురేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ధర్మభిక్షం స్ఫూర్తితో ముందుకు సాగాలి

**- గీత పనివార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్**

*కురవి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

గౌడ కులస్తుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయుడు ధర్మభిక్షం స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని గీత పనివార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఒక ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర గీత పనివార సంఘం 10వ మహాసభను దొంతు రామ్మూర్తి, చిర్రా వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడుతూ నిజాం పరిపాలనలో దేశాన్ని కాపాడిన, తాడిచెట్లు గీసేవారికే తాడు అనే నినాదంతో గీత పనివార హక్కుల కోసం పోరాడిన వ్యక్తి ధర్మభిక్షం అని అతని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వాలు గీత కార్మిక సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించి తాటి వనాన్ని ఏర్పాటుచేయాలని, గౌడ కులస్తులకు గీతబంధు అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిలు గౌడ్, పోగుల శ్రీనివాస్ గౌడ్, బి. విజయ సారధి, నాగభూషణం, కోటయ్య, ముత్యం వెంకన్న, పుల్లయ్య, రమేష్, సతీష్, నవీన్, రాజన్న, పాల్గొన్నారు.




## ఎన్డీలో చేరికలు

**- పార్టీలోకి చేరుతున్న ఇరుగు నాగన్న**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాల నుండి సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీలో చీలికల కారణంగా నాయకులు ఎవరి వర్గంలో వారే పనిచేసుకుంటూ ఉన్నారు. ఈ క్రమంలోనే శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయంలో చంద్రన్న వర్గానికి ఇరుగు నాగన్న ఆపార్టీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న నాయకత్వంలో మాతృ సంస్థ అయిన ఎన్డీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయటానికి విడిపోవడం కంటే సంఘటితంగా ఉండి బలమైన విప్లవ పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటచేయవలసిన అవసరం ఉన్నదని అందుకు విప్లవ శ్రేణులంతా ఒకే తాటిమీదికి రావలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దోపిడీ పాలకవర్గ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి పునాది కలిగిన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి విప్లవ శక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా నాయకులు హలావత్ లింగ్యా నాయక్, తొర్రూరు డివిజన్ కమిటీ నాయకులు ఊడుగుల లింగన్న, నక్క యాకయ్య, యుగంధర్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ మృతి

*మరిపెడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ శనివారం పద్మ (48) మృతి చెందింది. మండలంలోని ఉల్లెపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మర్థోజు పద్మ అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతురాలకు పలువురు నాయకులు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.

## మాతృసంస్థలోకి ఇరుగు నాగన్న

నెల్లికుదురు,అక్టోబర్ 08,ప్రభాతవార్త

సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ (చంద్రన్న)పార్టీ డివిజన్ కమిటీ నాయకుడు కామేడ్ ఇరుగు నాగన్న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మాతృసంస్థలోకి కామేడ్ మండల వెంకన్న ఆధ్వర్యంలో చేరినట్లు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు హలావత్ కామ్రేడ్ లింగ్యా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....విప్లవపార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి విడిపోవడం కంటే ఐక్యంగా ఉండి బలమైన విప్లవపార్టీ నిర్మాణం చేయడం అవసరం ఉందన్నారు.విప్లవ శ్రేణులంతా ఒకే తాటిమీదకు రావల్సి న ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కామ్రేడ్ నాగన్న గత 30సంవత్స రాలుగా విప్లవోద్యమంలో పనిచేస్తున్నడని,కొన్ని చిన్నచిన్న కారణాలతో దూరంగా ఉంటూ వచ్చారని,అన్నింటిని నిరా ్మణపరంగా చర్చించుకుని పరిష్కరించుకోవాల్సి న అంశాలన్నీ తాము గుర్తించి తిరిగి మాతృసంస్థలోకి రావడాని ్న స్వాగతిస్తున్నామన్నారు.దోపిడి పాలకవర్గ పార్టీల ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగట్టి పునాగి కలిగిన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి విప్లవశక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కమిటీ నాయకులు ఇరుగు అనీల్,కామ్రేడ్ ఉడుగుల లింగన్న,నక్క యాకయ్య,యుగేందర్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శా

నెల్లికుదురు,అక్టోబర్ 08,ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన మల్లయ్య సతీమణి ఉపేంద్ర,కొత్త చెన్నారెడ్డిల భౌతికాయాలకు శుక్రవారం మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళ్ళ ర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రేస్ పార్టీ నెల్లికు దురు గ్రామశాఖ అధ్యక్షులు మంచాల వెంకన్న,కుమ్మరికుంట్ల మౌనేందర్,సలుగు పూర్ణచ౦దర్ ,వార్డు సభ్యులు పులి శ్రీను,సట్ల యాకయ్య,ఎచ్ మల్లేష్,గడ్డం అరుణ్ కుమార్,ఆకుల కోంరయ్య,ఆకుల నర్స య్య,మహ్మద్ అమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పిఎస్ రాష్ట్రనేత యాకయ్య జన్మదిన వేడుక

నెల్లికుదురు,అక్టోబర్ 08,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్రనేత బిరు



యాకయ్య 54వ జన్మధిన వేడుకను ప్రజాసంఘాల నేతల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించి,కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేయడంతోపాటు స్థానిక అస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు గునిగంటి రాజన్న,అశోద బాస్కర్,పెరుమాండ్ల తిలక్‌బాబు,బాబు గౌడ్,ఇసంపెల్లి సైదులు,కాంగ్రేస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తూళ్ళ ప్రణయ్,జెల్ల ఉపేందర్,యాది రాజు,పెరు మాండ్ల యాకయ్య,శీలం కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నముప్పారంలో పెన్షన్ పత్రాలు అందచేత

నెల్లికుదురు,అక్టోబర్ 8,ప్రభాతవార్త

మండలంలోని చిన్నముపా ్వర ం గ్రామంలో శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న,స్థానిక సర్పంచ్ చీకటి ప్రవీణ్‌ల చేతుల మీదుగా




గ్రామంలోని పెన్షన్‌దారులకు శనివారం పెన్షన్ కార్డులు,మంజూరి పత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసిఆర్ అసరా లేని జీవితాలకు తోడై కుటుంబంలో కొడుకుగా,పెద్దన్నగా అలోచించి ఈ అసరా పథకం ప్రవేశపెట్టారని,ఈ ఆసరా పెన్షన్‌తో పెన్షన్‌దారుల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారన్నారు.రాబోవు రోజుల్లో కేసిఆర్‌కు వెన్నుదన్నుగా నిలపడటానికి పెన్షన్‌దారులు సిద్దంగా ఉన్నారన్నారు .గ్రామంలో నూతనంగా వృద్దాప్య పెన్షన్లు 50,వికలాంగ పెన్షన్లు 08,విడో పెన్షన్లు 19,ఒంటరి స్త్రీలకు సంబదించిన 1తో కలిపి మొత్తం 78పెన్షన్లను అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయిలి గంగాధర్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌తోపాటు వార్డు సభ్యులు,పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## నియోజవర్గంలో కాంగ్రేస్ జెండా ఎగురవేస్తాం

నర్సింహులపేట,అక్టోబర్ 8,ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో డోర ్నకల్ నియోజకవర్గంలో కాం గ్రేస్‌పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు మాలోతు నెహ్రూనాయక్ అన్నారు.శనివారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ఏర్పుల బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,వారి కష్టసుఖాల్లో అండగా నిలవనున్నామన్నారు.రాబోవు ఎన్నికల్లో తెరాస పార్టీని గద్దెదించేందుకు కాంగ్రేస్ కార్యకర్తలు వీరసైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మేరుగు సత్యనారాయణ,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు లలిత,నాయకులు లాలు నాయక్,రవీందర్ నాయక్,రాందాస్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## పేదలకు వరం సిఎం రీలిఫ్‌ఫండ్

నర్సింహులపేట,అక్టోబర్ 8,ప్రభాతవార్త



పేదలకు వరం సిఎం రిలీఫ్‌పండని తెరాస నాయకుల బిక్షం రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని లొక్యతండాకు చెందిన గుగులోతు అన్వేష్‌కు రూ.45వేల విలువైన చెక్కును అందచేశారు.త్వరగా చెక్కులు రావడానికి కృషిచేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు మంచినీళ్ళ రవీందం రెడ్డి,ఎరనాగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ నియోజక వర్గ ప్రజలకు ఋణపడి ఉంటాను

కురవి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:

డోర్నకల్ నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా వారి వెంట ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రజలకు ఋణపడి ఉంటానని టిపిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్ అన్నారు. శనివారం మండలంలోని బలపాల గ్రామ శివారు లింగ్యా తండాలో తన నివాసం వద్ద కురవి మండల కాంగ్రెస్ నాయకులు వద్దుల మహేందర్ ఆధ్వర్యంలో టిపిసిసి సభ్యులుగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా తండాకు రావడంతో తండా వాసులతో కలిసి నాయకులు ఘనంగా శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్యామల శ్రీనివాస్, మాలోత్ హరిలాల్, ఎడ్ల వెంకన్న, గుగులోతు నవీన్, చందూలాల్, లక్ష్మయ్య, మల్లయ్య, రాందాస్, లాలునాయక్, పాల్గొన్నారు.



## శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించిన ఆర్‌డివో

పెద్దవంగర,అక్టోబర్ 08,ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ కార్యాలయ నిర్మాణ స్థలంను,సభ ఏర్పాటుకు స్థలాన్ని ఆర్‌డివో రమేష్‌బాబు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మండలంలో ఇరవై గ్రామాల పరిధిలో ఉన్నా నూతన మండల కార్యాలయ భవన నిర్మాణ ఏర్పాటుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేస్తున్నారన్నారు.ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అధికారులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని తెలిపారు.మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ధి కమిటి చైర్మన్ రామచంద్రయ్య శర్మలు మాట్లాడుతూ ప్రజల చెంతకే పాలన చేర్చడం,పరిపాలనా సౌలబ్యం కోసమే సీయం కేసీఆర్ కొత్తగా మండలాలను ఏర్పాటు చేశారని వారు అన్నారు.మండల కేంద్రంలోని గట్లకుంట గ్రామానికి పోయే రహదారిలో ప్రభుత్వ కార్యాలయల శంకుస్థాపన కార్యక్రమ శంకుస్థాపన కార్యక్రమాన్ని మండల నాయకులు,పార్టీ శ్రేణులు తదితరలు వచ్చి దిగ్విజయం చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రమేష్‌బాబు ,మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు యాదిగిరి రావు,జిల్లా నాయకులు నేహ్రూనాయక్, సుధీర్‌బాబు,సోమనర్శింహరెడ్డి,వెంకట్రామయ్య,సురేష్,భద్రయ్య చారి తదితరులు పాల్గోన్నారు.



# విద్యాసంస్థల ఏర్పాటు హర్షణీయం

**కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ప్రయోజనాన్ని ధృష్టిలో పెట్టుకొని కేసముద్రం మండలంలో ప్రభుత్వ విద్యాసంస్థల ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవడం హర్షణీయమని మండలానికి చెందిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. కేసముద్రం మండలంలో గతంలో ఎస్టీ సంక్షేమ బాలికల గురుకులం, పోస్టు మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతం జో ్యతీరావుపూలే బిసి సంక్షేమ బాలికల గురుకులాన్ని ప్రారంభించబోతున్నారని, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేసిన కృషి వల్లనే ఇది జరుగుతున్నదని అన్నారు. ఈమేరకు గురుకులం ఏర్పాటు కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మంజూరు చేసిన సిఎం కెసిఆర్ ఫ్లెక్సీలకు వారు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వహించిన పాలాభిషేక కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు, వైస్‌ఎంపిపి రావుల నవీన్‌రెడ్డి, సర్పంచ్‌లు గంధసిరి సోమయ్య, పురం రమేష్, ఆరుద్రపు శ్రీనివాస్, యాకుబ్‌రెడ్డి, శరత్‌యాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ కొండేటి రవి, ఎంపిటిసిలు రాజు, దుబ్బాక వెంకన్న, నీలం దుర్గేష్, టౌన్ అధ్యక్షుడు వీరునాయక్, కొమురమల్లు, రవీందర్‌గౌడ్, యాకుబ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, తార్‌సింగ్, బిసిసెల్ అధ్యక్షుడు సంపత్, పాల్గొన్నారు.



# అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం

**గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లు ఇస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో కొత్తగా ఆసరా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు నగదును, మంజూరు పత్రాలను శనివారం భరత్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేసారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కోవిడ్ కష్టాల్లో ఉన ్నప్పటికీ రాష్ట్రంలో సంక్షేమపథకాల అమలును, ఆసరా పెన్షన్ల పంపిణిని నిలిపివేయకుండా కొనసాగిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు తులసీరాం, ఉపసర్పంచ్ కంకటి మమత, వార్డు సభ్యులు బాసికాల మంజుల, పూజారి అఖిల్, పోస్టుమాస్టర్ భీమగాని వెంకటేశ్వర్లు, కార్యదర్శి కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు బయలుదేరిన భూదేవి శ్రీదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరుడు

**గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:**

గార్ల వేటవెంకటేశ్వరుడికి మర్రిగూడెంలో జరగబోయే బ్రహ్మోత్సవాలకు పెళ్ళికుమారుడిగా ముస్తాబై గార్లనుండి శనివారం సాయంత్రం వైభవంగా అలంకరించిన రధంలో హట్టహాసంగా బయలుదేరాడు. శుక్రవారం స్థానిక పాఖాల యేటి నుండి దేవాదాయ ధర్మదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయచైర్మన్, కమిటిసభ్యులు, సర్పంచ్ అజ్మీరబన్సిలాల్, వేదపండితులు, ప్రముఖులు తీసుకొచ్చిన బిందెతీర్థంతో మంత్రోత్సరణాలతో స్వామివారికి అభిషేకం జరిపించారు. శనివారం సాయంత్రం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలకు గార్లలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో అలంకరణతో పెళ్ళికుమారుడుగా ముస్తాబై కళ్యాణానికి మేళతాళాలతో వేదమంత్రాల నడుమ ఘనంగా బయలు దేరాడు. స్థానిక పురవీధుల గుండా భక్తమండలి, మహిళలు కోలాటాలతో ఉత్సవ విగ్రహాలను రధంపై ఊరేగింపుగా ప్రదర్శిస్తుండగా ప్రతి ఇంటి నుండి స్వామివారికి పాలకాయలు కొట్టి హారతులు అందించారు. ఎస్సై బాణోత్ వెంకన్న పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు ఉత్సవ విగ్రహాలు మర్రిగూడెం చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం భూదేవి, శ్రీదేవి సమేత స్వామి వారి కళ్యాణం నకు భక్తులు మాస్కులు ధరించి పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు ప్రాప్తులు కాగలరని దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి, ఆలయ కమిటి కోరారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, దేవస్థాన ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యక్షులు బూడిదరాణి, ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షన్ నరేందర్, సర్పంచులు అజ్మీర బన్సిలాల్, భూక్య బుజ్జి, టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, శ్రీసాయిగౌరి జ్యూయలరీ యజమాని తునిగర్ విజయ్, కందునూరి శ్రీనివాస్, పుల్లఖండం వేణు, శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్తా, కనఖశేఖరం, రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, తాళ్ళపల్లి కృష్ణ, భూక్యరా ములు నాయక్, అర్చకులు రామాయణం రామా చార్యులు, యాదగిరిస్వామి, సనత్ కుమారాచార్యులు, శ్రీనివాసమూర్తి, వెంకటరామస్వామి, సాయిఫణింద్ర, మధుస్వామి, ప్రవీణ్‌కుమార్‌స్వామి, గోవింద్‌స్వామి, అచ్యూతానందస్వామి భక్తులు, తదితరులున్నారు.



# భూముల సర్వే ప్రశాంతగా నిర్వహించేందుకు సహకరించాలి

**గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన పోడుభూముల సర్వేను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరు అధికారులకు సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాలాజీ త ండా పంచాయితీ పరిధిలో రైతులు సాగుచేసుకుంటున్న భూములను శనివారం అధికారులు చేపట్టిన సర్వేను ఆయన క్షేత్రస్థాయిలో ఎంపిటిసి భట్టు నాగరాజు, సర్పంచ్ రత్నావత్ శంకర్, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పంచాయితీ పరిధిలో సాగుచేసుకుంటున్న రైతులు ధరఖాస్తులు చేసుకొని సంబందిత సర్వేనెంబర్ భూమి వివరాల పత్రాలు, శిస్తుచెల్లించి ఉంటే రసీదులు, సర్వే అధికారులకు అందించాలన్నారు. ప్రభుత్వ రికార్డులలో నమోదు చేసిన వివరాల ప్రకారమే సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని మండల పరిధిలో 692 మంది ధరఖాస్తులు చేసుకున్నారని, అర్హులైన రైతులకు పట్టాలు అందించేందుకే ప్రభుత్వం సర్వే నిర్వహిస్తుందన్నారు. సర్వే అనంతరం ఎఫ్ఆర్‌సి కమిటి తీర్మాణం మేరకు అర్హులైన పోడుసాగుదారుల జాబితా నివేధికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఎటువంటి అపోహలను నమ్మరాదని, ధరఖాస్తులు చేసుకున్న ప్రతిరైతు సర్వేకు పూర్తిగా సహకరించాలని కోరారు. రైతులు అందించిన ధరఖాస్తులను పరిశీలించి, భూపత్రాల ప్రకారం వారి సమక్షంలోనే సర్వే నిర్వహించి ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లోనే రైతువారిగా అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా సర్వే సమగ్రంగా, వేగవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రత్నావత్ శంకర్, ఎంపిటిసి భట్టు నాగరాజు, ఎంపిడిఓ రవీందర్, డిప్యూటి తహశీల్దార్ వీరన్న, డిఆర్ఓ రమేష్, ఎఫ్‌బిఓ బిక్షపతి, కార్యదర్శులు కిషన్, కిరణ్, పోడుభూముల కమిటి సభ్యులు, రైతులు, తదితరులున్నారు.






# నేడు వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వేటవెంకటేశ్వరుని కళ్యాణం

**గార్ల అక్టోబర్8 ప్రభాతవార్త:**



గార్ల మర్రిగూడెం వే ట వె ం క టే శ్వ ర ు ని ఆలయంలో శుద్ద పౌర్ణమి ఆదివారం సాయంత్రం 4గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వ రస్వామి కళ్యాణం వైభ వంగా నిర్వహించుటకు ఏర్పాటు పూర్తి చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్ శనివారం తెలిపారు. గార్లమండల పరిధిలోని మర్రిగూడెం సమీపంలో వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శుద్దపౌర్ణమి ఉదయం బిందెతీర్థం, 8గంటలకు అర్చకులు ఆలయ ంలో కలశతీర్థం, 11గం.లకు ద్వజారోహణము, గరుధముద్ద, భేరి పూజ, దేవతోహ్వానం వంటి పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుంది. సాయంత్రం శ్రీదేవి, భూదేవి ఉత్సవవిగ్రహాలను పూలమాలలతో అలంకరించిన సుందరమూర్తులను ప్రత్యేకంగా రధంపై మంత్రోత్సరణ, మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకవచ్చి ఆలయం ఆవరణంలోని కళ్యాణ మండపంలో నింపుకొని పూజలు నిర్వహిస్తారు. అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రతీయేటా లాగే ఈయేడాది కూడ మానుకోట జిల్లా డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామం వాస్తవ్యులు మల్లంవారి వంశీకులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించుకోనున్నారు. మల్లం వంశీకులు, సర్పంచ్‌లు, ఆలయకమిటి సభ్యులు, ప్రముఖులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి పీటల మీద కూర్చోని కళ్యాణం జరిపించడం ఆనవాయితీ. వంశపారంపర్య అర్చకులు వేదమంత్రోత్సరణ, మేళతాళాలు, సన్నాయిల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత వేటవెంకటేశ్వరుని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈకళ్యాణానికి భక్తులు మాస్కుధరించి అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు ప్రాప్తులు కాగలరని దేవాదాయశాఖ, ఆలయకమిటి, అర్చకులు కోరుతున్నారు.

# ఆదివాసీ సమాజం రాజకీయాలకు అతీతంగా పోరాడాలి

**గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కూడబలుక్కుని ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళగొట్టే కుట్రలు పన్నుతున్నాయని ఈకుట్రలకు వ్యతిరేకంగా ఆదివాసీ సమాజం రాజకీయాలకు అతీతంగా పోరాడాలని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. ఎన్‌డి, ఎఐకెఎంఎస్ మండల కమిటిల ఆద్వర్యంలో అటవి సంరక్షణ నియమాలను నిరసిస్తు ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివసీలు సాగుచేసుకుంటున్న పోడుభూములకు పట్టాలు అందిస్తామని ఎనిమిది యేండ్లు గడుస్తున్నా నేటికి అందించడంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాలను రద్దుచేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి, ఎఐకెఎంఎస్ మండలకమిటీలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆదివాసులు ఉద్యమించాలని, అటవీసంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తు పోడుభూముల పట్టాల సాధనకై ఈనెల చివరి వరకు గ్రామాలో ప్రచారం చేస్తు అధికారులకు వినతిపత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మనోహర్, వీరభద్రం, సిహెచ్ గణేష్, మాన్య, వి.సక్రు, భద్రాజి, తదితరులున్నారు.



# పోడు రైతు చేసుకున్న ప్రతి ధరఖాస్తును పరిశీలించాలి

## అధికారుల సర్వేను పరిశీలించిన కలెక్టర్



**గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**
పోడు భూములకు హక్కు పత్రాల జారీకి రైతులు ఆన్‌లైన్ ద్వారా అందజేసిన ప్రతి ధరఖాస్తును అధికారులు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మండలంలోని సీతానాగారం శివారు భూక్య దస్రుతండాలో శనివారం అధికారులు నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్సీ కమిటీలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు సూచనలు జారీ చేసారు. పోడు రైతులు చెప్పిన విశయాలను విన్నారు. ఆర్హులైన పోడు దారులందరికీ హక్కు పత్రాలు అందించే విధంగా ఎఫ్ఆర్సీ కమిటీలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామ, మండలస్థాయి అధికారులకు సహకరించాలని కోరారు. అటవీ హక్కుల చట్టానికి లోబడి ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలని కోరారు. గూడూరు మండలానికి సంబంధించి 16779 ఎకరాల పోడు భూములకు గాను 6663 క్లెయిములు వచ్చాయని, వీటన్నింటినీ క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ఎవరికీ నష్టం జరగకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా అందించిన యాప్ ద్వారా వివరాలను పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎర్రయ్య, గూడూరు డిటి నాగరాజు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎఫ్ఆర్వో సురేష్, సిబ్బంది, ఎఫ్ఆర్సీ చైర్మన్ మంగీలాల్ పాల్గొన్నారు.

# పశువులను పరీక్షించిన పశువైద్యాధికారి

వార్త కథనానికి స్పందన



**మరిపెడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**
మండలంలోని వీరారం గ్రామంలో పశువులు వింత వ్యాధితో బెంబేలెత్తుతున్న రైతులు అనే శీర్షిక శుక్రవారం వెలువడింది. కథనానికి స్పందించిన మండల పశువైద్యాధికారి రమేష్ శనివారం మండలంలోని వీరారం గ్రామంలోని రైతుల పశువులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా పశువులకు దద్దుర్లు వచ్చే అవకాశం ఉందన్నారు. మందులు సకాలంలో వాడితే తగ్గుముఖం పడుతుందన్నారు వీటితో పశువులకు ఎలాంటి ప్రమాదం లేదన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు డా॥ రమేష్ భరోసా ఇచ్చారు.

# యాదృశ్చిక సమస్యలకు భయపడితే బలహీనులౌవుతాము

**సంగెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**
వైవాహిక జీవితంలో యాదృశ్చికంగా ఎదురయ్యే సమస్యలకు భయపడితే, బలహీనులౌవుతారని, తెలంగాణ రాష్ట్ర సైకాలజిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పరికపల్ల అశోక్ తెలిపారు. ప్రశాంత్ నగర్‌లోని సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మానసిక ఆరోగ్య అవగాహణ సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సైకాలజిస్ట్ పి. అశోక్ పాల్గొని వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలు వారి కుటుంబ జీవనంలో ఎదురైన సమస్యలపై నాటివల్ల కలిగే దుశ్ప్రభావాలపై వృద్ధులకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా వారిచే మానసిక ఉల్లాసం కోసం పూర్వ జానపదగీతాలు పాడించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ సమాజంలో మానవులు తమ వైవాహిక, జీవితంలో ఎదురయ్యే క్లిష్టతరమైన సమస్యలకు భయపడితే మనస్సులో మానసిక ఆలోచనతో ఆరోగ్యం క్షీణత దశకు చేరుకుంటుందని, మనోవ్యాధికి మందులేదనే సామేతను ఆయననుదహరించారు. సమస్యలతో మానసికంగా కృంగిపోకుండా, మనోధైర్యంతో సముద్రమై నడిచే, నావలాంటి జీవితాన్ని ముందు, కొనసాగించినపుడే శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణంగా ఆరోగ్యవంతమైన జీవనం గడుపుతారన్నారు. వృద్ధాప్య దశకు చేరుకునే సమయంలో ఎదురయ్యే సమస్యలకోసం మానసికంగా కృంగి పోకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిత్యం వాకింగ్, యోగా మెడిటేషన్ లాంటివి చేస్తే మానసిక ఆలోచన అదే దుష్ట శక్తి తొలిగిపోయి సురక్షితమైన ప్రశాంతత కలిగి ఆరోగ్యవంతులుగా ఉంటారని సూచించారు. అనంతరం పండ్ల పంపిణీ చేశారు. ఈ సమావేశంలో టీపీఏ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మురళీధర్‌రావు, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు యాకూబ్‌బీ, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీవిద్య, కార్యదర్శిలు బొజ్జ సురేష్, శ్యాం సుందర్, అపర్ణ దామోదర్, సునిత, డాక్టర్ శివుడు, విశ్రాంత ఎంపీడీఓ విద్యాసాగర్, జిల్లా లయన్స్ క్లబ్ మెంబర్స్ రాంగోపాల్ రెడ్డి, యాదిరెడ్డి, సాజియా లస్మా, తదితర మహిళా సంఘాల నాయకురాళ్ళు పాల్గొన్నారు.






# రామప్పను సందర్శించిన హైకోర్టు జడ్జి



**వెంకటాపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
ప్రముఖ పుణ్యక్షేత్రం రామప్ప దేవాలయాన్ని హైకోర్టు జడ్జి మాధవి దేవి శనివారం సందర్శించారు. ఆలయ పూజారులు ఆమెను పూర్ణ కుంభంతో స్వాగతించి ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామప్ప ఆలయంలోని శిల్ప సంపద, దేవాలయం చరిత్రను గౌడ్‌లు వివరించారు. ఈ సందర్భంగా ఆమె వెంట ములుగు జడ్జి సౌఖ్య, సిఐ రంజిత్ కుమార్, ఎస్సై ఎస్.కె తాజొద్దీన్ ఉన్నారు.


# నరేందర్‌కు రాష్ట్రస్థాయి విద్యాసామ్రాట్ అవార్డు

**దుగ్గొండి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**
మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన రావుల నరేందర్‌కు రాష్ట్ర స్థాయి బంగారు బతుకమ్మ అవార్డులో భాగంగా విద్యారంగంలో అందించిన సేవలకు గాను రాష్ట్ర స్థాయి విద్యాసామ్రాట్ అవార్డును అందుకున్నారన్నారు.

మండలంలోని గిర్నిబావిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ శనివారం వరంగల్ విజ్‌డమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోతన విజ్ఞాన పీఠంలో నిర్వహించిన రావుల నరేందర్‌కు రాష్ట్ర స్థాయి విద్యాసామ్రాట్ అవార్డును శాలువా మెమోంటో ప్రశంసపత్రంను సినీ నటుడు రాజ్‌కాంత్ గీతాశా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వ్యవస్థాపకులు కార్పొరేటర్ దాస్యం అభినవ భాస్కర్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి సెయింట్ మేరి హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయులుగా విదులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుకు సహకరించిన సిస్టర్ జయప్రద, మరియా గోరేటి ఉపాధ్యాయులకు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.



# పశువులకు లంపిస్కిన్ వ్యాధి



**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**
వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల పశువులకు ఈ మధ్య కాలంలో లంపి స్కిన్ అనే కొత్త వ్యాది రావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యాది పశువుల్లో ఎప్పటి నుంచో ఉన్నప్పటికి నర్సంపేట ప్రాంతంలో ఇటీవలే కనిపించడం అరుదుగా భావిస్తున్నారు. ఇటీవల కాలంలో ఏజెన్సీ ఎరియా అయిన కొత్తగూడ మండలంలో ఈ వ్యాది బయటపడింది. క్రమంగా ఈ వ్యాది నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాల్లోని పశువులకు కనిపిస్తుంది. తాజాగా శనివారం నర్సంపేట పట్టణంలో కొన్ని వీధులలో తిరుగుతున్న ఆవులకు ఈ వ్యాది ఉన్నట్లు కనిపించింది. కాగా పట్టణంలో ప్రధాన రోడ్లపై పశువులు విచ్చలవిడిగా తిరుగుతుండటంతో మున్సిపాలిటి సిబ్బంది ఏమాత్రం

### ఆందోళనలో రైతన్నలు

పట్టించుకోకపోవడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ వ్యాది సోకిన పశువులపై ఈగలు వాలి ఆ ఈగలు వేరే పశువులపై వాలడంతో ఈ వ్యాది సోకుతుందని ఈ వ్యాది సోకుతుందని పశు వైద్యాధికారులు తెలుసుకున్నారు.

### రైతులు అధైర్యపడకండి: డా.వింద్య....

లంపి స్కిన్ వ్యాది పశువులలో ఎప్పటి నుండో ఉందని ఇది సాదారణ వ్యాదే అని రైతులు అధైర్యపడకూడదని పశువైద్యాధికారి వింద్య తెలిపారు. కోవిడ్ సమయంలో ఈ వ్యాది పశువులకు సోకిందని రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఎలాంటి ప్రమాధం ఉండదని ఈ వ్యాది లక్షణాలు గమణించడం కోసం శరీరంపై నల్లని బొడిపెల్లాగా వస్తాయని రైతులు ఇది గమణించి తక్షణమే స్థానిక పశువైద్యశాలకు తీసుకుపోతే వైద్యులు తగిన మందులు వాడమని చెబుతురని ప్రస్తుతం పంపి స్కిన్ వ్యాదికి ప్రభుత్వం తరుపున ఎలాంటి మందులు సరఫరా లేవని ప్రైవేటు షాపుల్లో దొరుకుతాయన్నారు. ఈ వ్యాది వల్ల పశువులకు ఎలాంటి ప్రమాధం ఉండదని దీని ప్రభావం 15 రోజులు ఉంటుందని తెలిపారు.